# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ | ఆదివారం-05- అక్టోబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 129 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in






## అన్నా అంటే నేనున్నానంటూ...
# కేటీఆర్ భరోసా

- సోషల్ మీడియా శక్తికి నిదర్శనం.. ఒక్క ట్వీట్‌తో సహాయం
- దళిత విద్యార్థి గణేష్‌కు కేటీఆర్ అండ
- పేద విద్యార్థుల భవిష్యత్తు కాపాడడమే లక్ష్యం

2లో

# తెలంగాణాలో స్థానిక ఎన్నికలు
# జరిగేనా? ఆగేనా ?

### తెలంగాణలో బీసీ 42 శాతం రిజర్వేషన్ వివాదం
### స్థానిక ఎన్నికల భవితవ్యమే సుప్రీం తీర్పుపై ఆధారితం




హైదరాబాద్,అక్టోబర్ 4 :
ప్రత్యేక కథనం(తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వ నిర్ణయం భారీ వివాదానికి దారితీసింది. మొత్తం రిజర్వేషన్ 67 శాతానికి చేరుకోవడంతో రాజ్యాంగ పరిమితి అయిన 50 శాతాన్ని మించిందనే కారణంతో ఈ అంశం సుప్రీం న్యాయస్థానం ఎదుటకు చేరింది. వంగ గోపాల్ రెడ్డి అనే వ్యక్తి దాఖలు చేసిన వ్యాజ్యం "రాష్ట్రాలు 50 శాతం పరిమితిని అతిక్రమించగలవా?" అనే కీలక ప్రశ్నను ముందుకు తెచ్చింది. ఈ కేసు అక్టోబర్ 6న న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతా విచారణకు తీసుకోనున్నారు. ఈ తీర్పు తెలంగాణ ఎన్నికల గమ్యాన్ని

మిగతా 2లో

# కొండాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు

- రూ.3,600 కోట్ల భూమి స్వాధీనం
- కొండాపూర్‌లోని ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు కూల్చేసిన హైడ్రా
- భారీ బందోబస్తు నడుమ కూల్చివేతలు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్‌లో హైడ్రా మరోసారి విశ్వరూపాన్ని చూపించింది. కొండాపూర్‌లో అక్రమ కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. పోలీసు యంత్రాంగంతో కలిసి హైడ్రా సిబ్బంది తెల్లవారుజాము నుంచి జేసీబీల సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ పోలీసులు అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను నిలువరించారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. గతంలో ఈ భూమి విషయంలో స్థానికులు రంగారెడ్డి కోర్టును ఆశ్రయించగా

మిగతా 2లో

# ప్రశాంత్ కిషోర్ తానే గొప్పవాడిననే భ్రమలో ఉన్నారు


- ఆయన కొన్ని రాష్ట్రాలలో ఫెయిల్ అయిన నాయకుడు అని చురక
- పక్క రాష్ట్రాల గురించి కాకుండా బీహార్ గురించి ఆలోచించాలి
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. ప్రశాంత్ కిశోర్ ఇతర రాజకీయ నాయకులపై విమర్శలు చేస్తూ తానే గొప్పవాడిననే భ్రమలో జీవిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రశాంత్ కిశోర్ కొన్ని రాష్ట్రాలలో ఫెయిల్ అయిన రాజకీయ నాయకుడని విమర్శించారు. ఇప్పుడు జన్ సురాజ్ పార్టీ పేరుతో బీహార్ ప్రజలను ఆకర్షించాలనుకుంటున్నప్పటికీ, ఆయన సిద్ధాంతాలు అక్కడ పనిచేయడం లేదని అన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు రేవంత్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బీహార్ ఎన్నికల కోసం మాత్రమే ఇలా చేస్తూ ప్రతి ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డి పేరును

మిగతా 2లో



## అమెరికాలో దుండగుడి కాల్పుల్లో హైదరాబాద్ విద్యార్థి మృతి

- డాలస్ నగరంలో కాల్పుల ఘటన
- ప్రాణాలు కోల్పోయిన చంద్రశేఖర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

అమెరికాలో తుపాకీ సంస్కృతి మరోసారి పడగవిప్పింది. ఓ దుండగుడు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో హైదరాబాద్ విద్యార్థి పోలే చంద్రశేఖర్ మృతి చెందాడు.

మిగతా 2లో

# జాగృతికి కొత్త కమిటీ!

- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్టీ నేత లకావత్ రూప్ సింగ్‌కు బాధ్యతలు
- నియామకాల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట అని కవిత వెల్లడి
- త్వరలో రాష్ట్రవ్యాప్త పర్యటనకు సిద్ధమవుతున్నట్లు ప్రకటన
- మహిళా జాగృతి జిల్లా అధ్యక్షులను కూడా నియమించిన కవిత

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుంచి సస్పెన్షన్‌కు గురైన కొన్ని వారాలకే ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కార్యకలాపాలను ముమ్మరం చేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తాను స్థాపించిన తెలంగాణ జాగృతి సంస్థను పునరుత్తేజపరిచే దిశగా కీలక



మిగతా 2లో

# రాష్ట్రాలకు కేంద్రం హెచ్చరిక..

### పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గు సిరప్‌లు ఇవ్వకూడదు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక ముఖ్యమైన ఆరోగ్య హెచ్చరిక జారీ చేసింది. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గు సిరప్‌లు ఇవ్వకూడదని స్పష్టంగా పేర్కొంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో దగ్గు సిరప్ వల్ల 12 మంది పిల్లలు మరణించినట్లు వార్తలు రావడంతో

మిగతా 2లో





## మూడు రోజుల పాటు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

- ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలుల హెచ్చరిక
- నేటి నుంచి వర్షా లు పడతాయని అంచనా
- హైదరాబాద్‌లో సాయంత్రం, రాత్రి వేళల్లో వర్షా లు
- రాష్ట్రవ్యాప్తంగా తగ్గుముఖం పట్టిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు

4లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక






## అన్నా అంటే నేనున్నానంటూ...
# కేటీఆర్ భరోసా

**వరంగల్, అక్టోబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు):**
సోషల్ మీడియా శక్తి మరోసారి స్పష్టమైంది. ఒక్క ట్వీట్‌తోనే పేద విద్యార్థి భవిష్యత్తుకు వెలుగునిచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు (కేటీఆర్) తన సామాజిక హృదయాన్ని మరోసారి చాటుకున్నారు.
ఎంబీబీఎస్ ఫ్రీ సీటు సాధించినప్పటికీ, ట్యూషన్ ఫీజులు భరించలేని వరంగల్‌కు చెందిన దళిత పేద విద్యార్థి గణేష్ సమస్యను స్థానిక జర్నలిస్ట్ రాజేష్ సోషల్ మీడియా ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. ఈ ట్వీట్‌ను గమనించిన కేటీఆర్ తక్షణమే స్పందించి "అన్నా అంటే నేనున్నా" అంటూ భరోసా కల్పించారు.
చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి, అమ్మమ్మ వద్ద పెరిగిన గణేష్ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుంటూ, నీట్ పరీక్షలో రాణించి ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్నాడు. కానీ ట్యూషన్ ఫీజు భారం భరించలేక భవిష్యత్తు చీకటిలో పడుతున్న ఈ విద్యార్థికి కేటీఆర్ అండగా నిలిచారు. "దళిత, పేద విద్యార్థుల భవిష్యత్తు కాపాడటం నా బాధ్యత. గణేష్ విద్యాభ్యాసానికి కావాల్సిన సహాయం అందించబడుతుంది" అని కేటీఆర్ తన ట్వీట్‌లో స్పష్టం చేశారు.
ఈ సంఘటన సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. నెటిజన్లు "సామాజిక హృదయమున్న యువనేత" అంటూ కేటీఆర్‌ను ప్రశంసిస్తున్నారు. గతంలో కూడా పేద విద్యార్థులు, బలహీన వర్గాల సమస్యలకు తక్షణ స్పందన చూపిన కేటీఆర్, మరోసారి తమ సేవా మనసును నిరూపించుకున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇలాంటి మద్దతు మరింత పెరిగితే తెలంగాణ యువత భవిష్యత్తు మరింత వెలుగొందనుంది.

## తెలంగాణాలో స్థానిక ఎన్నికలు
# జరిగేనా? ఆగేనా ?




నిర్ణయించే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**బిల్లు నుండి ప్రభుత్వ ఉత్తర్వు వరకూ – గవర్నర్ అనుమతి లేకుండానే జారీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్‌ను 29 శాతం నుండి 42 శాతానికి పెంచే బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, భారతీయ జనతా పార్టీలు సహా అన్ని పార్టీలూ దీనికి సమ్మతించాయి. అయితే ఆ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండగా ప్రభుత్వం సెప్టెంబరు 26న ప్రభుత్వ ఉత్తర్వు విడుదల చేయడం కొత్త వివాదానికి దారితీసింది.

**హైకోర్టు ఇప్పటికే ప్రభుత్వ నిర్ణయంపై ప్రశ్నలు లేవనెత్తింది.**

సెప్టెంబరు 24న సింగిల్ బెంచ్ వ్యాజ్యాన్ని తిరస్కరించినా, విభాగీయ బెంచ్ "గవర్నర్ అనుమతి లేకుండా బిల్లును అమలు




చేయడం సరైందా?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ కేసు తదుపరి విచారణ అక్టోబర్ 8కి వాయిదా పడింది.

**సుప్రీం వ్యాజ్యం – రాజ్యాంగ విరుద్ధమా?**

వంగ గోపాల్ రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంలో "15 శాతం ఎస్సీ, 10 శాతం ఎస్టీ రిజర్వేషన్‌లతో కలిపి మొత్తం 67 శాతం చేరడం 1992లో ఇచ్చిన ఇంద్రా సాహ్నీ తీర్పుకు వ్యతిరేకం" అని పేర్కొన్నారు. "ఇలా చేయడం మెరుగైన అర్హత కలిగిన అభ్యర్థులకు నష్టం కలిగిస్తుందనీ, స్థానిక సంస్థల్లో సమాన అవకాశం హరించబడుతోందనీ" ఆయన వాదించారు.
1992లో మాండల్ కమిషన్ అంశంపై సుప్రీం తీర్పు ఆధారంగా 50 శాతం పరిమితి విధించబడింది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆ పరిమితిని అతిక్రమించిందా లేదా అన్నదే ఈ కేసులో ప్రధాన ప్రశ్నగా మారింది. తమిళనాడు, మహారాష్ట్రలో కూడా అధిక రిజర్వేషన్‌లపై ఇలాంటి వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణ తీర్పు దేశవ్యాప్తంగా మార్గదర్శకంగా నిలవవచ్చని న్యాయవర్గాలు చెబుతున్నాయి.

**రాజకీయ ప్రకంపనలు – మద్దతు, ఆరోపణల మేళవింపు**

కాంగ్రెస్ పార్టీ ఈ వ్యాజ్యాన్ని రాజకీయ కుట్రగా అభివర్ణిస్తోంది. బీసీ నాయకులు అక్టోబర్ 6న పెద్ద ఎత్తున వ్యాజ్యాలు దాఖలు చేయనున్నట్లు ప్రకటించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ "బీసీల భవిష్యత్తు కోసం అన్ని పార్టీలు కలిసి మద్దతు తెలపాలి, రాజకీయాలను పక్కనపెట్టాలి" అని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, భారతీయ జనతా పార్టీలు ఇప్పటికీ స్పందించకపోవడంతో అనిశ్చితి కొనసాగుతోంది.

**ఎన్నికలపై అనిశ్చితి – షెడ్యూలు ప్రకారం జరగనున్నాయా?**

రాష్ట్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 9న ఎన్నికల ప్రకటన విడుదల చేయాలని నిర్ణయించింది. పోలింగ్ అక్టోబర్ 23, 27, 30, 31 మరియు నవంబర్ 4, 8 తేదీల్లో జరగనుంది. అయితే సుప్రీం తీర్పు ప్రతికూలంగా వస్తే ఎన్నికల ప్రక్రియ వాయిదా పడే అవకాశం ఉందని అంచనా.

**సామాజిక న్యాయం – రాజ్యాంగ పరిమితి మధ్య సమతుల్యం**

బీసీలకు అధిక ప్రాతినిధ్యం ఇవ్వడం సామాజిక న్యాయం పరంగా సమర్థనీయమే అయినా, రాజ్యాంగ పరిమితిని దాటిపోవడం చట్టపరంగా అనుమతించదగినదేనా అన్న ప్రశ్నకు అక్టోబర్ 6న సమాధానం లభించనుంది. ఈ తీర్పు తెలంగాణ రాజకీయాలు, బీసీ భవిష్యత్తు రెండింటినీ ప్రభావితం చేసే అవకాశం ఉంది.అందరి చూపు ఇప్పుడు అక్టోబర్ 6పై నిలిచింది.

# ప్రశాంత్ కిషోర్ తానే గొప్పవాడిననే భ్రమలో ఉన్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగించడం సరికాదని అన్నారు. బీహార్‌లో వలసలు తగ్గించడంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రశాంత్ కిశోర్ పక్క రాష్ట్రాల గురించి కాకుండా బీహార్ గురించి ఆలోచించాలని సూచించారు. బీహార్ అభివృద్ధి కోసం ప్రణాళికలు చెప్పకుండా ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను విమర్శించడమేమిటని ప్రశ్నించారు. రాజకీయాలు చేయాలనుకుంటే బీహార్‌కు ఏం చేస్తారో చెప్పాలని సూచించారు. బీహార్ ప్రజలను తక్కువ చేసి మాట్లాడిన రేవంత్ రెడ్డి తమ గడ్డపై అడుగుపెడితే తగిన గుణపాఠం చెబుతామని ఇటీవల ప్రశాంత్ కిశోర్ హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రానికి వెళ్లి రేవంత్ రెడ్డిని ఓడిస్తానని శపథం చేశారు. రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ, నరేంద్ర మోదీ కూడా కాపాడలేరని అన్నారు. ఈ వ్యాఖ్యలపై చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.




# కొండాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు

(మొదటి పేజీ తరువాయి)

వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఆ తర్వాత దానిని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లింది. విచారణ జరిపిన కోర్టు తాజాగా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లో 12 మంది స్థానికులు 36 ఎకరాలను కబ్జా చేశారని, వాటి విలువ సుమారు 3,600 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు 60 ఏళ్లుగా ఈ భూములు తమ అధీనంలోనే ఉన్నాయని రైతులు చెబుతున్నారు.





**కూల్చివేస్తున్నామని మాకు ఎటువంటి సమాచారం లేదు**

హైడ్రా వాళ్లు వచ్చి పోలీసులను పెట్టి కూల్చారు. ఎందుకు కూల్చుస్తున్నారో చెప్పలేదు. అక్కడ ఉన్న బోర్లు కూడా తీసేశారు. ప్రభుత్వ భూములు అయితే ఇన్ని రోజులు ప్రభుత్వం ఏమి చేసింది. కేసీఆర్ ఆగిపోయారు. రేవంత్ రెడ్డి వచ్చి హైడ్రా అని కూల్చేస్తే ఎలా? మా తాతాల కాలం నుంచి ఇలాగే ఉంది. సాగు చేసుకుంటున్నాం. కూరగాయలు పండిరచుకుంటున్నాం. మాకు 2 వందల గజాలు కానీ 5 వందల గజాలు ఇస్తే ఇళ్లు కట్టుకుంటాం అని స్థానికులు అన్నారు.

# జాగృతికి కొత్త కమిటీ!

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయాలు తీసుకున్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని సంస్థ రాష్ట్ర కమిటీకి నూతన సభ్యులను నియమించినట్లు వెల్లడిరచారు. ఈ నియామకాల్లో సామాజిక న్యాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు కవిత తెలిపారు. కొత్తగా ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గంలోని 80 శాతానికి పైగా పదవులను బడుగు, బలహీన వర్గాల వారికి కేటాయించినట్లు స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్టీ వర్గానికి చెందిన సీనియర్ నేత లకావత్ రూప్ సింగ్‌ను నియమించడం ఈ కోవలో కీలక పరిణామంగా భావిస్తున్నారు. సీనియర్ నేత హరీశ్ రావుతో పాటు మరికొందరిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై పలు ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఆమె తన సొంత సంస్థ అయిన జాగృతిని బలోపేతం చేయడంపై దృష్టి సారించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.
త్వరలోనే తాను రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నట్లు కూడా కవిత తన ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లాల్లోని మేధావులు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలతో సమావేశమై వారి అభిప్రాయాలను, సూచనలను స్వీకరించనున్నట్లు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన సలహాల ఆధారంగా కమిటీ మూడో, ఆఖరి దశ నియామకాలు ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా, మహిళా జాగృతి జిల్లా అధ్యక్షుల నియామకాలను కూడా కవిత పూర్తి చేశారు. యాదాద్రి భువనగిరికి పిట్టల శ్యామల, పెద్దపల్లికి హారిక రావు, హనుమకొండకు మంజుల రావు, వరంగల్‌కు నూకల రాణి, కరీంనగర్‌కు అంకం శివరాణి, జగిత్యాలకు దొనకొండ సుజాత, రంగారెడ్డికి బండారి లావణ్య, నాగర్‌కర్నూల్‌కు చిలుక మంజుల రెడ్డి, మేడ్చల్‌కు తీనేత సంధ్యారెడ్డిని నియమించినట్లు తెలిపారు.



## అమెరికాలో దుండగుడి కాల్పుల్లో హైదరాబాద్ విద్యార్థి మృతి

(మొదటి పేజీ తరువాయి)

చంద్రశేఖర్ స్వస్థలం హైదరాబాద్ లోని ఎల్బీనగర్. బీడీఎస్ అనంతరం ఉన్నత చదువుల కోసం అతడు అమెరికా వెళ్లాడు. డాలస్ నగరంలో ఉదయం జరిగిన ఈ కాల్పుల ఘటనలో అతడు ప్రాణాలు కోల్పోయాడు. చంద్రశేఖర్ ఓ పెట్రోల్ బంకులో పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్నాడు. పెట్రోల్ కోసం వచ్చిన ఓ వ్యక్తి కాల్పులు జరపడంతో చంద్రశేఖర్ మృతి చెందాడు. దాంతో హైదరాబాద్ లోని అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. చంద్రశేఖర్ మరణవార్త విని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. చంద్రశేఖర్ మృతదేహాన్ని భారత్ కు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.



# రాష్ట్రాలకు కేంద్రం హెచ్చరిక..

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం ఇటువంటి హెచ్చరిక జారీ చేసింది. రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు సూచించడం కానీ, ఇవ్వడంకానీ చేయకూడదని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దేశించింది. ఈమేరకు కేంద్ర వైద్యఆరోగ్యశాఖ శుక్రవారం అన్ని రాష్ట్రాల వైద్యారోగ్య సేవల డైరెక్టర్లకు లేఖలు రాసింది.
పరీక్షించిన నమూనాలలో మూత్రపిండాలకు హాని కలిగించే విషపూరిత రసాయనాలు ఏవీ కనుగొనబడలేదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీని అర్థం పిల్లల మరణాలకు ఔషధంతో నేరుగా సంబంధం లేదు, కానీ పిల్లల భద్రతకు ఈ హెచ్చరిక చాలా ముఖ్యమైనది. చాలా సందర్భాల్లో ఎలాంటి మందులు వాడకుండానే దగ్గు సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. అందువల్ల రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు రాయడంకానీ, ఇవ్వడంకానీ చేయకూడదు. సాధారణంగా ఇలాంటివి 5 ఏళ్లలోపు చిన్నారులకు సిఫార్సు చేయరు. అంతకుమించిన వయసు వారికి ఇలాంటి మందులు వాడేట్లయితే తప్పనిసరిగా ఔషధ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఎంత మోతాదు ఎంతకాలం ఇవ్వాలన్న విషయంలో నిబంధనలు పాటించాలని కేంద్రం తన లేఖలో పేర్కొంది. మరోవైపు రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో పెద్దలకు వాడే దగ్గు సిరప్ తాగి 12మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సిరప్‌ను జైపూర్‌కు చెందిన కేసన్స్ అనే ఔషధ సంస్థ తయారు చేసింది. రెండేళ్లుగా ఈ సిరప్‌పై జరిపిన నాణ్యతా పరీక్షల్లో 40 నమూనాలు విఫలమైనట్లు గుర్తించిన అధికారులు తాత్కాలికంగా నిషేధం విధించారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
ఆదివారం-05- అక్టోబర్ 2025





# రాష్ట్రవ్యాప్తంగా పామాయిల్ సాగు విస్తరణకు కృషి

**మంత్రి తుమ్మల**

**అశ్వారావుపేట, అక్టోబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు):**

దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి పామాయిల్ రైతుల సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.

మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పూజ్యులైన ఎన్టీఆర్ గారి చేతుల మీదుగా నాటిన పామాయిల్ మొక్క నేడు వేలాది కుటుంబాలకు ఆర్థిక బలం అందిస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో పామాయిల్ సాగు విస్తరించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఏ ప్రభుత్వంలో ఉన్నా పామాయిల్ రైతుల అభివృద్ధి కోసం తన కృషి కొనసాగించానని గుర్తుచేశారు.

అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఆధారంగానే గెలల ధర నిర్ణయం జరుగుతోందని పేర్కొన్నారు. 15 వేల ఎకరాలకుపైగా పామాయిల్ సాగు ఉన్న ప్రాంతాల్లో కొత్త ఫ్యాక్టరీల స్థాపనకు చర్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. నర్మెట్ట పామాయిల్ ఫ్యాక్టరీ అత్యాధునిక సాంకేతికతతో నిర్మాణం పూర్తికి చేరుకుందని, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనుందని వెల్లడించారు.

రైతులు అంతర పంటలుగా కోకో, జాజి, వక్క, అవకాడో వంటి పంటలను సాగు చేస్తే అదనపు ఆదాయం పొందవచ్చని మంత్రి సూచించారు. దేశం లక్షన్నర కోట్ల రూపాయల విలువ చేసే వంట నూనెలను దిగుమతి చేసుకుంటోందని, పామాయిల్ సాగు పెంపుతో ఆ భారాన్ని తగ్గించవచ్చని అన్నారు.

పామాయిల్ రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా కార్బన్ క్రెడిట్ పథకం కింద నిధులు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పామాయిల్ గెలలు టన్నుకు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధరగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఇప్పటికే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రతి ఏడాదికి రెండు లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు ప్రణాళిక సిద్ధమైందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, "వ్యవసాయమే ఊపిరిగా భావించే తుమ్మల నాగేశ్వరరావు గారికి వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యతలు రావడం రైతులకు శుభసూచకమని" అన్నారు. వరి స్థాయిలోనే పామాయిల్ సాగు విస్తరణకు మంత్రి కృషి చేస్తున్నారని ప్రశంసించారు.

రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున రైతులు సమ్మేళనానికి తరలి వచ్చి మంత్రి తుమ్మలను ఘనంగా సన్మానించారు.



# కష్టాలను అధిగమించి లక్ష్యాన్ని సాధించిన ప్రమోద్ సాయి

- **గ్రూప్ వన్ అధికారిని సత్కరించిన సృజన సాహితీ సమాఖ్య.**

**సత్తుపల్లి, అక్టోబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు):**

జీవితంలో ఎదురైన కష్టాలను అధిగమించి గ్రూప్ వన్ అధికారిగా ఎంపికైన ప్రమోద్ సాయి విజయం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని సృజన సాహితీ సమాఖ్య నిర్వాహకులు పేర్కొన్నారు.

సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో ఢిల్లీలో జరిగిన ప్రమాదంలో కాలికి తీవ్ర గాయమై నాలుగేళ్లు చికిత్స పొందిన తర్వాత కోలుకుని మళ్లీ తన లక్ష్యంపై దృష్టి సారించినట్లు ప్రమోద్ తెలిపారు. "జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్నప్పుడే మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు" అని ఆయన అన్నారు. తన విజయానికి తల్లి ఉపాధ్యాయురాలు సుదర్శనమ్మతో పాటు కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల ప్రోత్సాహమే కారణమని చెప్పారు.

శనివారం సత్తుపల్లిలో జరిగిన కార్యక్రమంలో సృజన సాహితీ సమాఖ్య తరపున ప్రమోద్ సాయిని ఘనంగా సత్కరించారు. నిర్వాహకులు ఆయనను శాలువా కప్పి, జ్ఞాపిక అందజేశారు.

ఈ కార్యక్రమంలో సృజన అధ్యక్షుడు గట్టె వాసు, కార్యదర్శి జి.రామకృష్ణ, సభ్యులు మధుసూదన రాజు, పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, నరసింహారావు, అవినాష్, సంతోష్, అలాగే ఆషా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక ఎన్నికల్లో మాదిగలు పోటీ చేయాలి

- **జనరల్ స్థానాల్లో కూడా పోటీకు సిద్ధంగా ఉండాలి**
- **నామినేషన్ డిపాజిట్ ఫీజును మాదిగల ఐక్యవేదిక చెల్లించ టం జరుగుతుంది**

**ఖమ్మం బ్యూరో చీఫ్, అక్టోబర్ 4, తెలంగాణ ముచ్చట్లు;**

చింతకాని మండలంలో అంబేద్కర్ నాగరాజ్ అధ్యక్షతన మాదిగల ఐక్యవేదిక నిర్వహించడం జరిగింది... ఈ ఐక్యవేదిక ముఖ్య ఉద్దేశం చింతకాని మండలంలో ఎస్సీ రిజర్వేషన్ ఉన్నచోట ఎంపిటిసిగా సర్పంచిగా మాదిగలో పోటీ చేయాలని మరియు జనరల్ ఉన్నచోట కూడా పోటీలో నిలబడాలని కోరారు కనీసం ఉప సర్పంచ్ వచ్చేటట్లుగా చూసుకోవాలి గ్రామ స్థాయిలో మండల స్థాయిలో ప్రతి పార్టీలోనూ మాదిగలకు అధ్యక్షతమండల స్థాయి.... పదవులు ఇవ్వాలనిఇప్పుడు ఎక్కడైతేఎస్సీ మాదిగలపోటీ చేస్తున్నారో వారికి నామినేషన్ డిపాజిట్ ఫీజుమాదిగల ఐక్యవేదిక నుంచే కట్టడం జరుగుతుంది.. మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు..ఈ కార్యక్రమం అనంతరం చింతకాని ఎస్ఐ నూతనంగా బాధ్యతలుస్వీకరించిన వీరేంద్రగారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ...ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామంనుంచి వివిధ పార్టీవారుపాల్గొనడం జరిగింది.....



# నిరుపేదలకు స్థిర నివాసం కల్పించాలి

- **అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**

**పెద్దమందడి,అక్టోబర్4 (తెలంగాణ ముచ్చట్లు):**

పెద్దమందడి మండలం మోజర్ల గ్రామపంచాయతీ పరిధిలోని నిరుపేదల గుడిసెలను శనివారం అఖిలపక్ష జయంతి అధ్యక్షులు సతీష్ యాదవ్ సందర్శించారు. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు నిరుపేదలు ఎంతో కాలం ఎదురుచూస్తున్నారని, వారికి స్థిర నివాసం కల్పించాలని ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, పెద్దమందడి మండల అధ్యక్షులు నక్క కృష్ణయాదవ్ డిమాండ్ చేశారు.వారు 20-30 సంవత్సరాలుగా బుడగజంగాలు (సంచార జాతి - యాదవులు) అక్కడ గుడిసెలు వేసుకుని జీవిస్తున్నప్పటికీ, స్థానిక ప్రభుత్వ నేతలు ప్రతి ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి, స్థిర నివాసం కల్పించలేదని గుర్తు చేశారు. కొందరికి డబుల్ బెడ్‌రూం, ఇంకొద్దరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి ఆశ చూపించినప్పటికీ, నిజంగా ఇల్లు ఇవ్వడం జరగలేదని, వరదల కారణంగా గుడిసెలు, వస్తువులు ధ్వంసమైన సందర్భంలో కూడా వారు రక్షణ పొందినప్పటికీ, స్థిర నివాసం ఏర్పాటు చేయలేదని ఐక్యవేదిక తెలిపారు.అందువల్ల, జిల్లా కలెక్టర్ మరియు వనపర్తి ఎమ్మెల్యే వెంటనే నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, నక్క కృష్ణ యాదవ్, వెంకటేశ్వర్లు, రామస్వామి, బొడ్డుపల్లి సతీష్, నాగరాజు, రమేష్ యాదవ్, జానంపేట ఆంజనేయులు, ఎద్దుల నరసింహ, ఎద్దుల బాలయ్య, ఆవుల గోపాల్, ఆవుల నర్సమ్మ, ఎద్దుల వెంకటేష్, ఎద్దుల రాములు, ఎద్దుల శీను తదితరులు పాల్గొన్నారు.

# నిరంజన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం

- **బిఆర్ఎస్ నాయకులు పానుగంటి సురేష్ కుమార్**

**వనపర్తి,అక్టోబర్4(తెలంగాణ ముచ్చట్లు):**

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, వనపర్తి జిల్లా చిట్యాల సమీపంలోని చేయూత అనాధ ఆశ్రమంలో బీఆర్ఎస్ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పానుగంటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆశ్రమంలోని చిన్నారులకు నోట్‌బుక్‌లు, పెన్నులు అందజేశారు. సురేష్ కుమార్ మాట్లాడుతూ..పేద పిల్లలకు విద్యా సహాయం అందించడం సమాజం ప్రతి ఒక్కరి బాధ్యత. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు



కొనసాగుతాయి అన్నారు.అలాగే, బిఆర్ఎస్ యువ నాయకుడు పానుగంటి సురేష్ కుమార్ నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా సమాజ హితార్థం నాలుగవసారి రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆశ్రమ నిర్వాహకులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు మరియు చిన్నారుల విద్య కోసం అందించిన సహకారం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో విరపాగా సత్యం, గట్టు నాగేష్, పానుగంటి రాజు, గట్టు భాస్కర్ తదితరులు ఉన్నారు.







# హైదరాబాద్‌లో ఘనంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పెద్దమండడి,అక్టోబర్4 (తెలంగాణ ముచ్చట్లు):**

మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, పెద్దమండడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువకులు హైదరాబాదులోని రామంతపూర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంలో కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సొంత ఊరు నుండి వలస వెళ్లిన యువకులు పార్టీకి విధేయులుగా, తమ నాయకుడి పట్ల గల అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం నిరంజన్ రెడ్డి జన్మదినాన్ని జరుపుకుంటూ, ఆయనకు మద్దతుగా వెల్టూరు బీఆర్ఎస్ నాయకులు నిలవడం విశేషం.యువకులు నిరంజన్ రెడ్డి అండగా ఉండడం, పార్టీ సేవలో నిబద్ధత చూపడం, మరియు నాయకుడి పట్ల గల అభిమానాన్ని ప్రదర్శించడం ఈ వేడుక ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: మధు, జయరాజ్, చంద్రమోహన్, శ్రీను, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డకల్ ఎస్సై చొరవతో ప్రేమజంటకు వివాహం

**మహబూబ్‌నగర్,అక్టోబర్4(తెలంగాణ ముచ్చట్లు):**

అడ్డాకల్ మండలం కందూర్ గ్రామానికి చెందిన ముష్టి శివ (బిసి), దోమ రాధ (ఎస్సి మాదిగ, వయసు 22) గత ఏడాది నుండి ప్రేమలో ఉన్నారు. ఈ క్రమంలో శివ పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి యువతిని గర్భవతిని చేశాడు. అనంతరం పెళ్లికి నిరాకరించడంతో బాధితురాలు జిల్లా అదనపు పోలీసు అధికారి రత్నం కు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసింది.ఈ ఫిర్యాదు మేరకు అదనపు పోలీసు అధికారి పర్యవేక్షణలో, అడ్డకల్ ఎస్సై శ్రీనివాస్ చొరవతో ఇరువురి కుటుంబ సభ్యులను పిలిపించి వివరణ కోరారు. ఈ సందర్భంగా ముష్టి శివ పెళ్లి చేసుకుంటానని, దోమ రాధ పేరుమీద ఒక ఎకరం భూమి రిజిస్టర్ చేసి ఇస్తానని అంగీకరించాడు.దీంతో అక్టోబర్ 4, శనివారం ఉదయం 9 : 30 నిమిషాలకు



కందూర్ రామాలయంలో పెద్దల సమక్షంలో ముష్టి శివ, దోమ రాధలకు పెళ్లి జరిపించారు. పెళ్లి అనంతరం శివ తన భార్యను మంచిగా చూసుకుంటానని, కుటుంబ సభ్యులు రాఘవేందర్, వదిన, కొత్త శీను బావ, అక్క రాధకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందూర్ గ్రామానికి చెందిన కొత్త శ్రీను, బోయ రమేష్, గట్టు నరేందర్, దోమ కరెన్న, వెంకటయ్య, రాంచందర్, ఓపాలా కృష్ణయ్య, రాములు, మంగరాయి వెంకటేశ్వర్లు, యాదయ్య, దయాకర్, నరేందర్ గౌడ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఎన్నికల కోడ్ కారణంగా ప్రజావాణి తాత్కాలిక రద్దు

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి,అక్టోబర్4(తెలంగాణ ముచ్చట్లు):** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ సహా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు, ఎన్నికల నియమావళి ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని, అలాగే ఫిర్యాదులు ఇవ్వడానికి ఎవరూ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# మూడు రోజుల పాటు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం (ఐఎండీ) వెల్లడిరచింది. ఈ మేరకు చాలా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం పట్టాయి. నేటి నుంచి రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో సాయంత్రం, రాత్రి వేళల్లో అక్కడక్కడా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపారు. శుక్రవారం నాటికే రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి. నాగర్‌కర్నూల్‌లో అత్యల్పంగా 28.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా, హైదరాబాద్‌లోని బండ్లగూడలో 30.7 డిగ్రీలుగా నమోదైంది. రాబోయే వర్షాల కారణంగా ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.



# పసిడి ధరలే ప్రామాణికం!

◆ ప్రపంచ అనిశ్చితి సంకేతాలపై ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా



ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయని ఇకపై బహుశా బంగారం ధరల్ని చూస్తే అర్థం కావచ్చని శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు. కౌటిల్య ఎకనామిక్ కాంక్లేవ్ 2025లో పాల్గొన్న మల్హోత్రా మాట్లాడుతూ.. ఇంతకుముందు ముడి చమురు ధరలు ప్రపంచ అనిశ్చితికి సంకేతాలుగా ఉండేవని, ఇప్పుడు కొత్త ప్రామాణికంగా గోల్డ్ రేట్లు వచ్చాయన్నారు. కాగా, ప్రస్తుతం పసిడి ధరలు ఆల్‌టైమ్ హై స్థాయిలో కదలాడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలి కాలంలో పుత్తడి విలువ క్రమేణా పెరుగుతూ పోతున్నది. దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) తులం ఏకంగా రూ.1.20 లక్షలను దాటిపోయింది. ఈ నేపథ్యంలో మల్హోత్రా వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. నిజానికి నేడు దాదాపు ప్రతీ దేశం ఆర్థికంగా ఒత్తిడిని ఎదుర్కొంటున్నదని సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ ఒకింత ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం.

**వాణిజ్య విధానాలపై..**

ప్రస్తుత వాణిజ్య విధానాలు.. ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థల వృద్ధి అవకాశాలను దెబ్బతీసేలా ఉంటున్నాయని మల్హోత్రా అన్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకూ ఇవి ఇబ్బందికరమేనని హెచ్చరించారు. ప్రధాన దేశాల స్టాక్ మార్కెట్లు దిద్దుబాటుకు గురవుతున్నది గుర్తుచేశారు. బుధవారం ప్రకటించిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాల్లో వరుసగా రెండోసారీ కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ యథాతథంగా ఉంచిన సంగతి విదితమే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు, ఆ దేశంతో భారత వాణిజ్య ఒప్పందం అంశాలు వాటి ప్రభావం ఆధారంగా రాబోయే రోజుల్లో రిజర్వ్ బ్యాంక్ ద్రవ్యవిధానం ఉంటుందని మల్హోత్రా నాడు విలేకరుల సమావేశంలో చెప్పారు. అయితే ద్రవ్యోల్బణం తగ్గితే వడ్డీరేట్ల కోతలకు వీలుంటుందనీ స్పష్టం చేశారు.

# మన ఆర్థికం పటిష్ఠం


◆ అంతర్జాతీయ ఆటుపోట్లపై బేఫికర్
జూ ఆర్థిక మంత్రి సీతారామన్



**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా పలు ఆటుపోట్లున్నప్పటి కీ మన ఆర్థిక వ్యవస్థకు ఎలాంటి ఢోకా లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు స్థిరీకరణ శక్తిలా మారిందన్నారు. గత పదేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన చర్యలతో మన ఆర్థిక వ్యవస్థ ఎలాంటి సవాళ్లనైనా తట్టుకునే స్థితికి చేరిందన్నారు. ఢిల్లీలో జరుగుతున్న 'కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్, 2025' సదస్సులో సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశీయ వినియోగం, పెట్టుబడులే మన ఆర్థిక వ్యవస్థకు శ్రీరామరక్షగా మారాయన్నారు. పలు సానుకూల అంశాలున్నా ఎలాంటి అలసత్వానికి తావు లేదని హెచ్చరించారు. ఆర్థిక ఆంక్షలు, సుంకా లు, పెరుగుతున్న అంతర్జాతీయ ఉద్రిక్తతలు అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలను మార్చివేస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆమె గతంలో ఎన్నడూ లేని అనిశ్చితి, ఆటుపోట్ల యుగమని ఆమె అభివర్ణించారు. ప్రైవేటు పెట్టుబడులు: పెరుగుతున్న వ్యాపారావకాశాలతో ప్రైవేటు రంగం పెట్టుబడులపై దృష్టి కేంద్రీకరించిందని, ముఖ్యంగా ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టులపై ్రరఆసక్తి చూపిస్తోందని చెప్పారు. గత ఐదేళ్లలో తమ ప్రభుత్వం ఏటికేటికీ ప్రభుత్వ మూల ధన పెట్టుబడులను పెంచుకుంటూ పోతున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.11.21 లక్షల కోట్ల ప్రభుత్వ పెట్టుబడుల లక్ష్యానికి కట్టుబడి ఉన్నట్టు తెలిపారు.

# పీఎన్‌బీ రుణ ఎగవేత కేసులో కీలక పరిణామం..

**నవంబర్ 23న భారత్‌కు నీరవ్ మోదీ..?**



పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.వేల కోట్ల రుణాలు ఎగవేసిన కేసులో.. డైమండ్ వ్యాపారి నీరవ్ మోదీ ప్రస్తుతం లండన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. నీరవ్ మోదీని త్వరలోనే భారత్‌కు అప్పగించేందుకు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. బ్రిటన్ అధికారులు వచ్చే నెల అంటే నవంబర్ 23న నీరవ్ మోదీని భారత్‌కు అప్పగించనున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. అతన్ని ముంబైలోని ఆర్థర్ రోడ్డు జైలులో ఉంచనున్నట్లు సమాచారం. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు నీరవ్ మోదీ దాదాపు రూ.14 వేల కోట్ల రుణం ఎగవేసిన ఉదంతం 2018లో వెలుగులోకి వచ్చింది. ఆ వెంటనే అతను విదేశాలకు పారిపోయాడు. ఈ కేసును సీబీఐ, ఈడీ విచారిస్తోంది. దర్యాప్తులో భాగంగా నీరవ్ ఆస్తులను కూడా ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ ఆర్థిక నేరగాన్ని స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో నీరవ్ మోదీ తమదేశంలోనే నివసిస్తున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం 2018 డిసెంబర్‌లో ప్రకటించింది. దీంతో అతడిని తమకు అప్పగించాలని భారత్ విజ్ఞప్తి చేయగా.. 2019లో నీరవ్ మోదీని అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారు. అతన్ని భారత్‌కు అప్పగించేందుకు బ్రిటన్ ప్రభుత్వం ఆమోదం కూడా తెలిపింది. 2021, ఏప్రిల్‌లో అతన్ని భారత్‌కు అప్పగించాలని ఆనాటి యూకే హోంమంత్రి ప్రీతి పటేల్ ఆదేశించారు. ఇక ఈ వ్యవహారంలో మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ.. ఇప్పటిదాకా దేశ, విదేశాల్లోని రూ.2,596 కోట్ల విలువైన నీరవ్ ఆస్తుల్ని అటాచ్ చేసింది. ముంబైలోని బ్రాడీ హౌజ్ పీఎన్‌బీ శాఖ కేంద్రంగా ఈ కుంభకోణం జరిగింది. బ్యాంక్ ఉన్నతాధికారులతో కలిసి నకిలీ/మోసపూరిత ఎల్‌వోయూలతో నీరవ్, చోక్సీలు వేల కోట్ల రుణాలను పొందారు. ఇక ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటిదాకా రూ.1,052.42 కోట్ల సొమ్మును పీఎన్‌బీ, ఇతర బ్యాంకులకు అప్పజెప్పినట్టు ఈడీ వర్గాలు చెప్తున్నాయి.

# ఈ రైతులకు పీఎం కిసాన్ డబ్బులు రాకపోవచ్చు..



భారతదేశంలోని రైతులు ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 21వ విడత రూ. 2000 కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొంతమంది రైతులు ఇప్పటికే తమ చెల్లింపులను అందుకున్నప్పటికీ, చాలా మంది ఇప్పటికీ తమ బ్యాంకు ఖాతాలకు డబ్బు జమ అవుతుందని ఎదురు చూస్తున్నారు. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో పంటలకు తీవ్ర నష్టం కలిగించిన ఇటీవలి వరదల కారణంగా ప్రభుత్వం ఇప్పటికే ఈ ప్రాంతాల్లోని సుమారు 27 లక్షల మంది రైతులకు వాయిదాను బదిలీ చేసింది. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ విడత డబ్బులను ముందుగానే వేసింది. ఇది కూడా చదవండి: ఒక శిశువు అంతర్జాతీయ విమానంలో జన్మిస్తే ఏ దేశ పౌరసత్వం లభిస్తుంది?

**21వ విడత ఎప్పుడు?**

ప్రభుత్వం ఇంకా అధికారిక తేదీని ఇవ్వనప్పటికీ, 21వ విడత దీపావళికి ముందే జమ కావచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. చెల్లింపులు 2025 అక్టోబర్ చివరి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అవసరమైన అన్ని ఫార్మాలిటీలను పూర్తి చేసిన రైతులకు త్వరలో చెల్లింపు అందే అవకాశం ఉంది. కానీ అందని వారికి ఆలస్యం కావచ్చు. ఒక శిశువు అంతర్జాతీయ విమానంలో జన్మిస్తే ఏ దేశ పౌరసత్వం లభిస్తుంది

**వీరికి ఈ వాయిదా డబ్బులు అందవు:**

కొంతమంది రైతులు వంటి ముఖ్యమైన విధానాలను పూర్తి చేయకపోతే లేదా వారి ఆధార్‌ను వారి బ్యాంక్ ఖాతాతో లింక్ చేయకపోతే రూ. 2000 అందుకోకపోవచ్చు. ఇతర సాధారణ సమస్యలలో తప్పు కోడ్‌లు, మూసివేసిన బ్యాంక్ ఖాతాలు లేదా రిజిస్ట్రేషన్‌లో తప్పు వ్యక్తిగత వివరాలు ఉన్నాయి. అలాంటి సందర్భాలలో వాయిదా ప్రాసెస్ చేయరు. రైతులు తమ ఆధార్ నంబర్, ఓటీపీని ఉపయోగించి అధికారిక కిసాన్ వెబ్‌సైట్ ని పూర్తి చేయవచ్చు. ప్రత్యామ్నాయంగా వారు బయోమెట్రిక్ ధృవీకరణ కోసం సమీపంలోని కేంద్రాలు లేదా బ్యాంకులను సందర్శించవచ్చు. వారు చెల్లింపును స్వీకరిస్తారో లేదో తెలుసుకోవడానికి రైతులు తమ లబ్ధిదారుల స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేయవచ్చు. పీఎం కిసాన్ లబ్ధిదారుల జాబితాలో వారి పేరు కనిపిస్తే వారు రూ.2000 వాయిదాకు అర్హులు.

# సిట్రాయిన్ సరికొత్త కారు

**ప్రారంభ ధర రూ.8.29 లక్షలు**

**చెన్నై:** సిట్రాయిన్ మరో మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. 'న్యూ ఎయిర్‌క్రాస్ ఎక్స్' పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ ప్రారంభ ధర రూ.8.29 లక్షలుగా నిర్ణయించింది. ప్లస్ మాడల్ రూ.9.77 లక్షల నుంచి రూ.11.37 లక్షల లోపు లభించనుండగా, మ్యాక్స్ మాడల్ రూ.12.34 లక్షల నుంచి రూ.13.49 లక్షల లోపు లభించనున్నది. స్మార్ట్, ప్రీమియం లుక్‌తో తీర్చిదిద్దిన ఈ మాడల్ లెదర్ సీట్లు, 10.25 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 7 ఇంచుల డిజిటల్ క్లస్టర్, భద్రత ప్రమాణాలు మెరుగుపర్చడంలో భాగం గా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, రియర్ పార్కింగ్ సెన్సార్‌తోపాటు మరో 40 భద్రత ఫీచర్లు, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్స్, ఫాగ్ ల్యాంప్స్ వంటి ఫీచర్స్‌తో తయారు చేసినట్టు కంపెనీ వర్గాలు వెల్లడిరచాయి. కంపెనీకి దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద, కంపెనీ వెబ్‌సైట్ ద్వారా ఈ మాడల్‌ను బుకింగ్ చేసుకోవచ్చునని సూచించింది.




# హైదరాబాద్‌లో క్యాప్రీ గ్లోబల్ రీజినల్ ఆఫీస్

దేశీయ నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ క్యాప్రీ గ్లోబల్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తెలంగాణలో తన విస్తరణ కార్యకలాపాలను వేగవంతం చేసింది. తన తొలి రీజినల్ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా కంపెనీ బిజినెస్ హెడ్ మునీష్ జైన్ మాట్లాడుతూ.. దక్షిణాదికి తమ వ్యాపారాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో ఇక్కడ రీజినల్ ఆఫీస్‌ను తెరిచినట్టు, అలాగే కరీంనగర్, వరంగల్‌లో శాఖలను కూడా ప్రారంభించినట్టు చెప్పారు. భవిష్యత్తులో మరో ఐదు శాఖలను తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించాలనుకుంటున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 28 లక్షల నూతన గృహాలకు డిమాండ్ ఉంటుందని అంచనా వేసిన సంస్థ.. అందుకు తగ్గట్టుగానే తమ వ్యాపార విస్తరణ ప్రణాళికను వేగవంతం చేసినట్టు చెప్పారు. 2,100 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ రీజినల్ సెంటర్‌తో తెలంగాణ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందించడానికి వీలు పడనున్నదన్నారు



# స్కీమ్ గడువు డిసెంబర్ 31 వరకు పొడిగింపు...



కేంద్ర ప్రభుత్వం టెక్స్‌టైల్స్ రంగంలో ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ కోసం దరఖాస్తుల స్వీకరణ గడువును డిసెంబర్ 31, 2025 వరకూ పొడిగించింది. ఈ నిర్ణయం శుక్రవారం టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటనలో వెల్లడిరచింది. ఈ స్కీమ్ కు టెక్స్‌టైల్స్ పరిశ్రమ నుంచి అనూహ్యమైన స్పందన వచ్చిన నేపథ్యంలో ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ స్కీమ్ కోసం అప్లై చేసుకునేందుకు అధికారిక ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా డిసెంబర్ 31, 2025 వరకూ అవకాశం ఉంటుంది. దేశీయ మాన్యుఫ్యాక్చరింగ్‌ను ప్రోత్సహించడమే కాకుండా, గ్లోబల్ మార్కెట్లలో పోటీతత్వాన్ని పెంపొందించాలన్నది దీని ప్రధాన ఉద్దేశం. ఈ నిర్ణయం ద్వారా ఎక్కువ మంది పెట్టుబడిదారులు ఈ స్కీమ్ లో పాల్గొనే అవకాశం కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. పరిశ్రమ నుంచి వస్తున్న ఆసక్తిని ప్రోత్సహించడానికి, పెట్టుబడిదారులకు మరో అవకాశం ఇవ్వడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. స్కీమ్ టెక్స్‌టైల్ రంగంలో మాన్ మేడ్ ఫైబర్ దుస్తులు, ఫ్యాబ్రిక్స్, టెక్స్‌టైల్స్ వంటి విభాగాల్లో పెద్దఎత్తున ఉత్పత్తిని ప్రోత్సహించడానికి రూపొందించబడిరది. ఆగస్టు 2025లో ఆహ్వానించిన దరఖాస్తుల్లో భాగంగా ఈ విభాగాల నుంచి అనేక దరఖాస్తులు వచ్చాయి. ఈ స్కీమ్ ద్వారా భారతదేశ టెక్స్‌టైల్ రంగంలో పోటీతత్వాన్ని పెంచడం, పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# అమెరికా కార్మికవర్గంపై దాడి!




అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏలుబడిలో అక్టోబరు ఒకటవ తేదీ నుంచి మరోసారి ప్రభుత్వం ''మూత'' పడిరది. ప్రపంచ మంతటా మీడియా సంస్థలు దీనిగురించి వార్తలిచ్చాయి, చర్చోపచర్చలు సాగిస్తున్నాయి. నిజంగా ప్రభుత్వం పనిచేయటం ఆగిపోయిందా? ఇది పాక్షిక సత్యం మాత్రమే. అమెరికా మిలిటరీ, వివిధ దేశాల్లో కుట్రలు సాగించే సిఐఏ, గాజాలో మారణకాండ, అర్జెంటీనా నియంతకు ఆదరణ, ఉక్రెయిన్‌లో రష్యా వ్యతిరేక సాయం, అమెరికా పట్టణాల్లో మిలిటరీని దించటం వంటివేవీ ఆగిపోలేదు. నిలిచిపోయిందేమిటి? లక్షలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు, రోగులకు వైద్యసేవలు, జనాలకు సంక్షేమ పథకాలు. ఇతర సేవలు మాత్రమే గతంలో ఇదే ట్రంప్ ఏలుబడిలో రికార్డు స్థాయిలో 35 రోజులు ప్రభుత్వం పనిచేయలేదు. అప్పుడు కూడా పైన చెప్పుకున్నవేవీ ఆగిపోలేదు, అన్నిరకాల దుర్మార్గాలూ కొనసాగాయి. ట్రంప్ కోరిన విధంగా లేదా పెద్దది, అందమైన బిల్లు పేరుతో ఆమోదించిన దాని మేరకు సంక్షేమ రంగాలకు కోతలను ఆమోదించేది లేదని ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ భీష్మించుకోవటంతో అక్టోబరు ఒకటి నుంచి కొన్ని ప్రభుత్వ అవసరాలకు నిధులు తీసుకొనే అవకాశం లేకుండా పోయింది. దాంతో ట్రంప్ చిందులు తొక్కుతున్నాడు. డెమోక్రటిక్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల పథకాలకు నిధుల కోత లేదా ఎత్తివేస్తానంటూ రంకెలు వేశాడు. అన్నీ డెమోక్రాట్లే చేశారంటూ ఉద్యోగులు, జనాలను రెచ్చగొట్టేందుకు గాను సిబ్బంది తొలగింపు చేయకతప్పదని, దానికి డెమోక్రాట్లదే బాధ్యత అవుతుందని, వారు కోరుకుంటున్న పథకాలను రద్దుచేస్తానంటూ బ్లాక్‌మెయిలుకు దిగాడు. జనాన్ని ఆకట్టుకొనేందుకు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన పన్నుల ద్వారా వచ్చే లక్ష కోట్ల డాలర్లను (నిజానికి అంత మొత్తం వస్తుందని ఎవరూ చెప్పటం లేదు, ఒకవేళ వచ్చినా ఆ మేరకు వినియోగదారులే తొంభైశాతం వరకు భరించాల్సి ఉంటుంది) కుటుంబానికి వెయ్యి నుంచి రెండువేల డాలర్ల వంతున అందరికీ పంపిణీ చేస్తానంటూ బిస్కెట్ వేశాడు. పార్లమెంటు ఉభయ సభల్లో రిపబ్లికన్లే మెజారిటీ అయినప్పటికీ సెనెట్‌లోని వంద మంది సభ్యుల్లో అరవై మంది అనుకూలంగా ఓటు వేస్తేనే ఖజానా నుంచి నిధులు తీసుకొనేందుకు వీలుకలుగుతుంది. అందువలన ఆ మేరకు డెమోక్రాట్లు మద్దతు ఇస్తేనే పని జరుగుతుంది. రెండుపార్టీల నుంచి అటూ ఇటూ కొందరు ఫిరాయించి ఓటు వేసినప్పటికీ 5545 దగ్గర స్తంభన ఏర్పడిరది. అందువలన మరో ఐదుగురు డెమోక్రాట్లను ఫిరాయించేట్లు చేస్తే ఇది తొలగిపోతుంది. లేకుంటే ప్రజాప్రతినిధుల సభ మెజారిటీ తీర్మానం చేస్తే, అధ్యక్షుడు నిర్ణయం తీసుకుని నిధుల విడుదలకు సుగమం చేయాల్సి ఉంటుంది. అమెరికామెక్సికో మధ్య గోడ నిర్మాణానికి నిధులు కావాలన్న ట్రంప్ ప్రతిపాదనను 2018లో డెమోక్రాట్లు వ్యతిరేకించారు. రిపబ్లికన్లు అందమైన బిల్లుగానూ ప్రతిపక్షం అసహ్యకరమైనదిగా వర్ణించిన సంక్షేమ పథకాల కోతల ప్రతిపాదనల మీద ఇప్పుడు ప్రతిష్టంభన ఏర్పడిరది. ప్రభుత్వ మూతకు ట్రంప్ రెండోసారి అధికారానికి రావటంతోనే నాంది పలికాడు. ప్రాజెక్టు 2025 పేరుతో ఎన్నికలకు ముందే ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు, సంక్షేమ పథకాలకు కోత, జనంపై భారాల మోతకు పూనుకున్నాడు. ప్రపంచ కుబేరుడు ఎలన్‌మస్క్‌ను రంగంలోకి దించి సామర్ధ్యం పెంపు ముసుగులో కొన్ని నెలల్లోనే మూడు లక్షల మంది వరకు ఇంటికి సాగనంపటం లేదా వారిచేతే బలవంతంగా రాజీనామా చేయించిన సంగతి తెలిసిందే.బిడ్డపోయినా పురిటి కంపు పోలేదన్నట్లుగా ఎలన్‌మస్క్ లేకున్నా అతగాడి అజెండా అలాగే ఉంది.

వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న తరుణంలో ట్రంప్ కోతలను సమర్ధిస్తే తమకు నష్టమేనని అటు రిపబ్లికన్లు, ఇటు డెమోక్రాట్లు ఆందోళన పడుతున్నారు. నవంబరులో మేయర్ ఎన్నిక జరిగే న్యూయార్క్ మెట్రో రైలు ప్రాజెక్టుకు 18, డెమోక్రటిక్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఎనిమిది బిలియన్ డాలర్ల హరిత ఇంధన ప్రాజెక్టు కేటాయింపు ఇప్పటికే పక్కన పెట్టారు. ట్రంప్ తమను వేధించటం గాక అమెరికన్ కుటుంబాలను బాధిస్తున్నాడంటూ డెమోక్రాట్లు ధ్వజమెత్తారు. ఏ విధంగా చూసినప్పటికీ ఇది యావత్ కార్మికవర్గం మీద దాడి తప్ప మరొకటి కాదు. ప్రభుత్వం మూతపడిరది గనుక గతంలో కార్మిక సంఘాలతో కుదుర్చుకున్న ఒప్పందాలకూ కాలం చెల్లినట్లే అని కొందరు అధికారులు చెప్పటం దానికి నిదర్శనం. నిజానికి మూతతో కార్మికవర్గానికి ఎలాంటి ప్రమేయమూ లేదు. తమ వేతనాల్లో ఎలాంటి కోత విధించటానికి వీల్లేదం టూ ఒప్పందాలను అమలు చేయాల్సిందేనని అనేక మంది కోర్టులకు వెళ్లేందుకు సన్నద్ధమౌతున్నారు. ఈ మూతను ఎలా ముగిస్తారన్నది చూడాల్సి ఉంది. జనం మీద పెనుభారం మోపితే కార్మిక వర్గంలో ఇప్పటికే ఉన్న అసంతృప్తి మరింతగా పెరిగేందుకు, వీధుల్లోకి వచ్చేందుకు దారితీస్తే ట్రంప్‌దే బాధ్యత అవుతుంది.

# యువత కోసం రూ.62వేల కోట్లు

- 'జన నాయక్' గౌరవాన్ని కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు?
- దేశ యువత కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి, యాంట్రప్రెన్యూర్‌షిప్‌కు సంబంధించి 62 వేల కోట్ల విలువైన పథకాలను ప్రారంభించిన ప్రధాని మోదీ



ఆర్‌జేడీ పాలనలో బిహార్ విద్యాపరంగా వెనుకబడిరదని, అందుకే వలసలు పెరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఇలాంటి దుర్భర పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్‌డీఏ సర్కార్ పురోగతి మార్గం పట్టించిందని ప్రశంసలు కురిపించారు. శనివారం బిహార్‌లో యువత కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రారంభించిన ప్రధాని మోదీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీ సభ్యులు తరచుగా జన్ నాయక్ అని ప్రశంసిస్తారు. వాస్తవానికి ఇది ఓబీసీ నాయకుడైన బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్?కు సంబంధించిన గౌరవనీయ పదం. దాన్ని ఇప్పుడు కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాల పట్ల బిహార్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'' అని ప్రధాని మోదీ అన్నారు. కర్పూరి ఠాకూర్‌కు ఎవరూ జన్ నాయక్ అనే బిరుదు ఇవ్వలేదు. కానీ అది ఆయన పట్ల ప్రజల ప్రేమకు ప్రతిబింబం అని మోదీ వ్యాఖ్యానించారు. దివంగత నేత కర్పూరి ఠాకూర్‌కు గతేడాది మోదీ సర్కార్ భారతరత్న పురస్కారం ప్రకటించారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ నితీశ్ సర్కార్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. బిహార్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కొత్త నిర్ణయాలు తీసుకుందని, గత 20 ఏళ్లతో పోల్చితే, వచ్చే ఐదేళ్లలో ఉపాధి పొందుతున్న వారి సంఖ్యలను రెట్టింపు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. బిహార్ యువతకు స్వరాష్ట్రంలోనే ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నితీశ్ సర్కార్ ఆలోచన చేస్తోందన్నారు. 2025 ఏళ్ల క్రితం బిహార్ విద్యావ్యవస్థపై జరిగిన విధ్వంసం గురించి ప్రస్తుత యువతకు తెలియకపోవచ్చని, ఆర్‌జేడీ లక్ష్యంగా మోదీ విమర్శలు గుప్పించారు. ఆర్‌జేడీ పాలనలో పాఠశాలలు మూతపడి ఉండేవని, ఉపాధ్యాయ నియామకాలు కూడా తక్కువగా జరిగేవని, అందుకే విద్యార్థులు రాష్ట్రం వదిలి ఇతర నగరాలకు వెళ్లాల్సి వచ్చేందని మోదీ అన్నారు. వేర్లు కుళ్లిపోతున్న చెట్టును పునరుద్ధరించడం చాలా కష్టమని, అయితే ఎన్‌డీఏ సర్కార్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి దిశగా నడిపించడానికి కృషి చేస్తోందన్నారు.

యువత కోసం రూ.62వేల కోట్లు

దేశంలో యువతకు సంబంధించిన పలు పథకాలకు ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆంత్రప్రెన్యూర్‌షిప్‌కు సంబంధించి రూ.62వేల కోట్ల విలువైన పథకాలను దిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికగా ప్రారంభించారు. దేశంలో ఐటీఐల ఆధునికీకరణకు సంబంధించి 'పీఎం సేతు' పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.60వేల కోట్లు వెచ్చించనుంది. దీనితో దేశంలోని వెయ్యి ప్రభుత్వ ఐటీఐల్లో ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్, ఇంక్యుబేషన్ వంటి వసతులు కల్పించనున్నారు.

ప్రధాని మోదీ శనివారం 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 400 నవోదయ విద్యాలయాలు, 200 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 12 వందల ఒకేషనల్ స్కిల్ ల్యాబ్‌లను ప్రారంభించారు. ఈ స్కిల్ ల్యాబ్‌లలో ఐటీ, ఆటోమోటివ్, వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్, టూరిజం వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. మరోవైపు బిహార్‌కు సంబంధించిన పలు పథకాలను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. విద్యార్థులకు ప్రతి నెల రూ.1000 ఇచ్చే 'ముఖ్యమంత్రి నిశ్చయ్ స్వయం సహాయతా బత్తా యోజన', 4 లక్షలు వరకూ వడ్డీలేని రుణాలు ఇచ్చే 'స్టూడెంట్ క్రెడిట్‌కార్డు' వంటి పథకాలను ఆయన స్వయంగా ప్రారంభించారు.


# టోల్‌గేట్ల వద్ద కొత్త రూల్స్..

- టోల్‌గేట్ల వద్ద ఫాస్టాగ్‌పై కేంద్రం రెండు కొత్త నిబంధనలు
- ఫాస్టాగ్ లేని వాహనాలకు యూపీఐతో చెల్లించే అవకాశం

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన కబురు చెప్పింది. టోల్‌గేట్ల వద్ద ఫాస్టాగ్ చెల్లింపుల విషయంలో రెండు కీలకమైన కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. ఈ మార్పుల వల్ల ఫాస్టాగ్ లేని వాహనదారులకు కొంత ఊరట లభించనుంది. కొత్త నిబంధనలు నవంబర్ 15 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ఇప్పటివరకు ఫాస్టాగ్ లేని వాహనాలు టోల్ ప్లాజాల వద్ద సాధారణ రుసుముకు రెట్టింపు మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించాల్సి ఉండేది. కేంద్రం ఈ నిబంధనను సవరించింది. ఇకపై ఫాస్టాగ్ లేనివారు నగదు రూపంలో చెల్లిస్తే యథావిధిగా రెట్టింపు రుసుము వసూలు చేస్తారు. అయితే, వారికి యూపీఐ ద్వారా చెల్లించే కొత్త అవకాశాన్ని కల్పించారు. యూపీఐ ద్వారా చెల్లింపు జరిపితే సాధారణ రుసుముకు 1.25 రెట్లు చెల్లిస్తే సరిపోతుంది. ఉదాహరణకు, సాధారణ టోల్ రూ.100 అనుకుంటే, ఫాస్టాగ్ ఉన్నవారు రూ.100 చెల్లిస్తారు. ఫాస్టాగ్ లేనివారు నగదు ఇస్తే రూ.200, అదే యూపీఐ ద్వారా చెల్లిస్తే రూ.125 చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాహనానికి ఉన్న ఫాస్టాగ్ ఖాతాలో తగినంత డబ్బు ఉన్నప్పటికీ, టోల్‌గేట్ వద్ద సాంకేతిక కారణాల వల్ల స్కానింగ్ వ్యవస్థ ఫెయిల్ అయి డబ్బులు కట్ కాకపోతే, ఆ వాహనదారులు ఎలాంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా వెళ్లిపోవచ్చు. ఈ నిర్ణయంతో టోల్ ప్లాజాల వద్ద సిస్టమ్ వైఫల్యాల వల్ల ప్రయాణికులకు కలిగే ఇబ్బందులకు తెర పడనుంది.

## దేశ రక్షణ కోసం భారత్
# ఏ హద్దులనైనా మీరుతుంది

- భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



పాకిస్థాన్ ను ఉద్దేశించి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ) మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుందని ఆయన గట్టిగా చెప్పారు. దేశ పౌరుల భద్రతకు, దేశ సమగ్రతకు ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకు దిగుతామో ఇప్పటికే నిరూపించామని అన్నారు.

2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్, ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అందుకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. దేశ రాజధాని ఢల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ భూభాగంలో భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసినప్పుడు తాము మతం చూడలేదని, కానీ పహల్గాంలో పౌరులను మతం అడిగి చంపారని రాజ్‌నాథ్ మండిపడ్డారు. తమ ప్రభుత్వం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుందని, సైన్యం జోలికిగానీ, సాధారణ పౌరుల జోలికిగానీ వెళ్లలేదని రాజ్‌నాథ్ చెప్పారు. మేం ఆ పని చేయాలనుకుంటే ఎప్పుడో చేసేవాళ్లమని, కానీ తాము అలా చేయలేదని అన్నారు.

# పాక్‌పై నిప్పులు చెరిగిన భారత్


- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో నిరసనకారులపై పాక్ దళాల అణచివేత
- హింసాత్మక ఘటనల్లో 10 మందికి పైగా మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- పాక్ చర్యలను తీవ్రంగా ఖండిరచిన భారత విదేశాంగ శాఖ
- మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ జవాబుదారీగా ఉండాలని డిమాండ్
- పీఓకేలో హింసపై పాకిస్థాన్ మానవ హక్కుల కమిషన్ ఆందోళన



పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో నిరసనకారులపై పాకిస్థాన్ దళాలు జరుపుతున్న అణచివేతను భారత్ తీవ్రంగా ఖండిరచింది. అక్కడి ప్రజలపై పాక్ సైన్యం దారుణాలకు పాల్పడుతోందని, ఈ హింసాత్మక ఘటనల్లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. గత కొన్ని రోజులుగా పీఓకేలో తమకు కనీస హక్కులు కల్పించాలని, వ్యవస్థీకృత అణచివేతను ఆపాలని కోరుతూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో ఇప్పటివరకు కనీసం 10 మంది పౌరులు మరణించగా, అనేకమంది గాయపడ్డారు. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. ''పీఓకేలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న నిరసనలు, అమాయక పౌరులపై పాకిస్థాన్ దళాల దౌర్జన్యాలపై వస్తున్న నివేదికలను మేము గమనిస్తున్నాం. చట్ట విరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాల నుంచి వనరులను పాకిస్థాన్ ప్రణాళికాబద్ధంగా దోచుకోవడమే ఈ హింసకు అసలు కారణం'' అని జైస్వాల్ విమర్శించారు. జమ్మూ కశ్మీర్, లడఖ్ ఎల్లప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని, భవిష్యత్తులో కూడా అలాగే ఉంటాయని ఆయన పునరుద్ఘాటించారు. పీఓకేలో జరుగుతున్న భయంకరమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ తప్పకుండా జవాబుదారీగా ఉండాలని భారత్ డిమాండ్ చేసింది. మరోవైపు, పాకిస్థాన్‌కు చెందిన మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీపీ) కూడా పీఓకేలో హింసపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులు, భద్రతా సిబ్బంది మరణాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాపాడాలని పేర్కొంది. నిరసనకారులతో పాక్ ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం కావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

# తీవ్ర తుఫానుగా శక్తి సైక్లోన్

**గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు**



అరేబియా సముద్రం లో శుక్రవారం ఏర్పడిన శక్తి సైక్లోన్ ఇవాళ తీవ్ర తుఫాను గా మారిందని భారత వాతావరణ విభాగం వెల్లడిరచింది. అయితే ఈ తుఫాను భారత తీరానికి దూరంగా పశ్చిమ దిశగా కదులుతోందని ఐఎండీ తెలిపింది. దాంతో భారత పశ్చిమ తీరానికి ముప్పు తప్పినట్లేనని స్పష్టంచేసింది. గడిచిన ఆరు గంటలుగా ఈ శక్తి తుఫాను గంటకు 13 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా కదులుతోందని ఐఎండీ అధికారులు తెలిపారు. ఇప్పుడు తీవ్ర తుఫానుగా మారడంతో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయని వెల్లడిరచారు. ప్రస్తుతం సైక్లోన్ శక్తి ద్వారకకు పశ్చిమం వైపు 420 కిలోమీటర్ల దూరంలో, పాకిస్థాన్‌లోని కరాచీకి పశ్చిమ దిశగా 290 కిలోమీటర్ల ఉందని చెప్పారు. కాగా శక్తి తుఫాను ఈ ఏడాది అరేబియా సముద్రంలో ఏర్పడిన తొలి తుఫానుగా నిలిచింది. రెండు రోజుల క్రితం అరేబియా సముద్రంలో ఈశాన్యం వైపు ద్వారకకు 240 కిలోమీటర్ల దూరంలో, పోరుబందర్‌కు 270 కిలోమీటర్ల దూరంలో అల్పపీడనం ఏర్పడిరది. అది వాయుగుండంగా బలపడి గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమవాయవ్య దిశగా కదులుతూ తుఫానుగా మారింది. ఇవాళ తీవ్ర తుఫానుగా మారి పశ్చిమదిశగా కదులుతోంది.



# అన్ని రోగాలకి ఒక్కటే పరిష్కారం..

గ్రీన్ టీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే శక్తివంతమైన పానీయం. గ్రీన్ టీలో ముఖ్యంగా పాలీఫెనాల్స్ అనే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. గ్రీన్ టీ అనగానే సాధారణంగా కొవ్వును కరిగించుకోవటానికి వాడతారు అని తెలుసు. కానీ, గ్రీన్ టీ మన శరీరానికి చాలా రకాలుగా ఉపయోగపడుతుందని, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీ వల్ల కలిగే ఎక్కువగా అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ వల్లే వస్తాయి. ఇవి మీ బాడీని ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుండి రక్షిస్తాయి. గ్రీన్ టీ రక్తంలోని చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరిస్తుంది. గ్రీన్ టీకి శరీరంలోని క్రొవ్వు, రక్తపీడనాన్ని తగ్గించే శక్తి వుంది. గ్రీన్ టీ కాంజేస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ వంటి గుండె సంబంధిత వ్యాధులను రాకుండా ఆపుతుంది. గ్రీన్ టీ త్వరగా బరువు తగ్గటానికి అద్భుతంగా పనిచేస్తుంది. గ్రీన్ టీ తాగటం వల్ల మెదడుకు మంచిది, మతిమరుపు రాకుండా చేస్తుంది. కీళ్లనొప్పులతో బాధ పడేవారికి గ్రీన్ టీ చక్కని ఔషధంగా పనిచేస్తుంది. ప్రతి రోజు ఒక కప్పు గ్రీన్ టీ తాగటం వలన ఒత్తిడి నుండి ఉపశమనాన్ని పొందవచ్చు. గ్రీన్ టీలో ఎల్ థయమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది



ఒత్తిడిని కంట్రోల్ చేస్తుంది. రోజుకు ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల ఆందోళన తగ్గుతుంది. గ్రీన్ టీ తాగితే అభిజ్ఞా పనితీరు మెరుగుపడుతుంది. గ్రీన్ టీ తాగడం వల్ల న్యూరోడీజెనరేటివ్ సమస్యలు రావు. అల్జీమర్స్ ప్రమాదం తగ్గుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఎముకలను బలంగా మార్చడంలో గ్రీన్ టీ సహాయపడుతుంది. గ్రీన్ టీ తాగితే ఆస్టియోపోరోసిస్ రిస్క్ తగ్గుతుంది. కీళ్ల నొప్పులు మాయం అవుతాయి. ప్రతిరోజూ గ్రీన్ టీ తాగడం వల్ల జీవిత కాలం పెరుగుతుంది. గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫాలీ ఫినాల్స్ ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇవి యాంటీ ఏజింగ్ గుణాలను కలిగి ఉంటాయి. గ్రీన్ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ కరుగుతుంది. గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. దీంతో హార్ట్ ఎటాక్ రిస్క్ తగ్గుతుంది. క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గ్రీన్ టీలోని పోషకాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. గ్రీన్ టీ తాగడం వల్ల డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. గ్రీన్‌టీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఇన్సులిన్ ఉత్పత్తిని స్థిరంగా ఉంచుతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల వేగంగా, సులభంగా బరువు తగ్గొచ్చు. గ్రీన్‌టీలోని కెటాచిన్లు చెడు కొవ్వును కరిగిస్తాయి. గ్రీన్ టీ తాగితే కేలరీలు వేగంగా బర్న్ అవుతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల బీపీ కంట్రోల్ అవుతుంది. గ్రీన్ టీ తాగితే రక్తప్రసరణ బాగా అవుతుంది. దీంతో బీపీ అదుపులోకి వస్తుంది.

## రాత్రిపూట మెంతులను నీటిలో నానబెట్టి ఉదయాన్నే తాగితే...



మెంతుల వల్ల చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని అనేక రకాల ఆహార పదార్థాలు, పచ్చళ్లలోనే కాకుండా కేశాల అభివృద్ధికి, సౌందర్య లేపనంగా కూడా దీనిని ఉపయోగిస్తుంటారు. చుండ్రు, జుట్టు రాలడం లాంటి సమస్యలను మెంతులు నివారిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో రాత్రంతా నీటిలో నానబెట్టిన మెంతి గింజలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మెంతి గింజల నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం తగ్గుతుంది. మెంతి గింజల నీరు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో బాగా పనిచేస్తుంది. మెంతి గింజల నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ప్రాణాంతక గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు మెంతి గింజల నీటిని తీసుకోవడం ద్వారా వారి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. విటమిన్లు, ఖని, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే నానబెట్టిన మెంతులు తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మెంతి నీటిని తీసుకోవడం వల్ల బొడ్డు కొవ్వు తగ్గుతుంది. బరువును సులభంగా నియంత్రించడంలో సహాయపడుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యానికి నానబెట్టిన మెంతులను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. మెంతి నీరు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడం వల్ల హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. మెంతి నీళ్లు తాగడం వల్ల జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. అలాగే, ఇది అజీర్ణం, ఉబ్బరం సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. మెంతి నీరు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్‌ను నెమ్మదిగా విడుదల చేస్తుంది. దీని కారణంగా చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగకుండా. అందువల్ల, మెంతి నీరు మధుమేహాన్ని నియంత్రించడంలో, నివారించడంలో కూడా సహాయపడుతుంది. మెంతి నీరు ఋతుస్రావం సమయంలో వచ్చే నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. క్రమరహిత ఋతుస్రావ సమస్యను తొలగిస్తుంది. అలాగే, మెంతి నీరు ఋతుస్రావం సమయంలో ఉబ్బరాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. జుట్టు రాలడం, పొడి చర్మానికి సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరిస్తుంది.

# ఉదయాన్నే ఈ రెండు తింటే చాలు..

# ఆసుపత్రికి వెళ్లాల్సిన పనే ఉండదంట.

మార్కెట్లో వివిధ రకాల ఖరీదైన డ్రై ఫ్రూట్స్ అందుబాటులో ఉన్నాయి. అదే సమయంలో, ఏ డ్రై ఫ్రూట్ మనకు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో..? అనే విషయంలో ఎల్లప్పుడూ గందరగోళంగా ఉంటుంది. డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆహారంతో పాటు, మెరుగైన ఆరోగ్యం కోసం ప్రతిరోజూ డ్రై ఫ్రూట్స్ తినడం మంచిదంటున్నారు వైద్య నిపుణులు.. పోషకాలు సమృద్ధిగా ఉన్న డ్రై ఫ్రూట్స్ విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. అందువల్ల, ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తినడం వల్ల శరీరానికి పూర్తి పోషణ లభిస్తుంది.. రోజంతా శక్తిని నిర్వహిస్తుంది. కానీ ఏ డ్రై ఫ్రూట్స్ ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయనే దానిపై ఎల్లప్పుడూ గందరగోళం ఉంటుంది. అన్ని మంచివే అయినప్పటికీ.. బాదం, వాల్‌నట్స్ సూపర్ డ్రై ఫ్రూట్స్ అని నిపుణులు చెబుతున్నారు. బాదం వాల్‌నట్స్ రోజూ తినడం వల్ల మీ మొత్తం ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుతుంది.. ఇవి అనేక వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తాయి.

బాదం.. బాదం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పోషకాలు అధికంగా ఉండే బాదంలో విటమిన్ ఇ, మెగ్నీషియం, ఆరోగ్య





కరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల, ఉదయం దీనిని తినడం వల్ల మీకు పోషకాలు లభిస్తాయి. బాదంను రాత్రిపూట నానబెట్టి ఉదయం తినడం మంచిది. ప్రతిరోజూ 5 నుంచి 6 బాదం తినడం ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. దీని రోజువారీ వినియోగం మెదడు పనితీరు, పదునైన జ్ఞాపకశక్తి.. ఏకాగ్రత శక్తిని మెరుగుపరుస్తుంది. దీనితో పాటు, బాదం మీ గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది.. శరీరం నుండి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది. వాల్‌నట్స్.. వాల్‌నట్స్ మీకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. మెదడు ఆకారంలో ఉండే వాల్‌నట్స్‌లో ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి.. ఇవి మీ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. దీనితో పాటు, వాల్‌నట్స్ తినడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో 1 నుండి 2 వాల్‌నట్స్ తినడం మంచిది. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా, ఇది కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.. టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.ముఖ్యమైన విషయం ఏంటంటే.. బాదం పప్పులను రాత్రంతా నానబెట్టిన తర్వాత తినడం మంచిది. దీనితో పాటు, ఉదయం బాదంపప్పు తొక్కను తొలగించి తినాలి.. తద్వారా ఎంజైమ్‌లు బాగా సక్రియం చేయబడతాయి. మరోవైపు, వాల్‌నట్‌లను కూడా నానబెట్టిన తర్వాత తింటే, జీర్ణక్రియ పోషణకు మంచిది. దీనితో పాటు, ప్రతిరోజూ 5 నుంచి 6 బాదం పప్పులు.. 1 నుంచి 2 వాల్‌నట్‌లు తినాలి. ఎక్కువగా తినడం వల్ల బరువు పెరగడం లేదా జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి.

# బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవాలని అనుకుంటున్నారా?



నేటి తరంలో అధిక బరువు సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఈ వ్యాసం 6 కిలోల బరువు తగ్గడానికి సహాయపడే 6 సమర్థవంతమైన వ్యాయామాలను వివరిస్తుంది. జంపింగ్ జాక్స్, పుష్‌అప్స్, హై నీస్, స్క్వాట్స్, బర్పీస్, మౌంటెన్ క్లైంబర్స్ వంటి వ్యాయామాలు బొడ్డు కొవ్వును తగ్గించి, శరీరారోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. నేటి యుగంలో క్రమరహిత జీవనశైలి, ఆహారపు అలవాట్లు, డెస్క్ ఉద్యోగాలు, అనేక ఇతర కారణాల వల్ల, చిన్న వయస్సులోనే బరువు పెరిగే సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారు. బరువు పెరగడంతో పాటు, చాలా మంది తమ పొట్ట, అంటే బొడ్డు కొవ్వుతో ఇబ్బంది పడుతున్నారు. పెరిగిన బరువు, బొడ్డు కొవ్వును తగ్గించడానికి ప్రజలు వివిధ రకాల నివారణల కోసం వెతుకుతారు. జంపింగ్ జాక్స్: జంపింగ్ జాక్స్ అనేది మొత్తం శరీరం జీవక్రియను వేగవంతం చేసే, కొవ్వును వేగంగా కాల్చే వ్యాయామం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రతిరోజూ కేవలం 10 నిమిషాలు జంపింగ్ జాక్స్ వంటి వ్యాయామాలు చేయడం వల్ల 100 నుండి 150 కేలరీలు బర్న్ అవుతాయి. పుష్‌అప్స్: ఫిట్‌నెస్ ట్రైనర్ల ప్రకారం.. పుష్‌అప్ వ్యాయామం ప్రధానంగా బొడ్డు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఛాతీ భుజాలను కూడా టోన్ చేస్తుంది. డెస్క్ ఉద్యోగాలు చేసే వ్యక్తులు ప్రధానంగా ప్రతిరోజూ 10 నిమిషాలు పుష్‌అప్ వ్యాయామాలు చేయాలి. ఈ వ్యాయామం చేయడం వల్ల 100 కేలరీలు తగ్గుతాయి. హై నీస్: ఈ వ్యాయామం కడుపు, తొడ కొవ్వును వేగంగా తగ్గిస్తుంది. ప్రతిరోజూ 20 నుండి 25 నిమిషాలు హై మోకాలి వ్యాయామం చేయడం వల్ల 200 నుండి 300 కేలరీలు బర్న్ అవుతాయని నిపుణులు అంటున్నారు. హై మోకాలి వ్యాయామం కార్డియోలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. స్క్వాట్స్: స్క్వాట్స్ తొడ, పిరుదులు, కడుపు కొవ్వును తగ్గిస్తాయి. ఈ వ్యాయామం జీవక్రియను వేగవంతం చేస్తుంది, ఇది బొడ్డు కొవ్వును కరిగించడాన్ని సులభతరం చేస్తుంది. రోజుకు 10 నిమిషాలు స్క్వాట్స్ చేయడం వల్ల 150 కేలరీల వరకు తగ్గుతుంది. కానీ స్క్వాట్స్ చేసే ముందు వేడెక్కడం ముఖ్యం అని గుర్తుంచుకోండి. బర్పీస్: బర్పీ వ్యాయామం శరీరం కోర్ బలం, స్టామినాను పెంచుతుంది. ప్రతిరోజూ కేవలం 5 నుండి 7 నిమిషాలు బర్పీ వ్యాయామాలు చేయడం వల్ల 300 కేలరీల వరకు ఖర్చవుతుంది. ఇది కడుపు, తుంటి కొవ్వును తగ్గిస్తుంది. ఇది తక్కువ సమయంలో ఎక్కువ బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. మౌంటెన్ క్లైంబర్స్ వ్యాయామం: మౌంటెన్ క్లైంబర్స్ కొవ్వును కరిగించడానికి, కోర్ బలానికి చాలా ప్రయోజనకరంగా ఉంటారు. ఈ వ్యాయామం ప్రధానంగా కడుపు, తొడలు, భుజాలలోని కొవ్వును తగ్గిస్తుంది. పర్వతారోహకులు ప్రతిరోజూ 5 నిమిషాలు వ్యాయామం చేయడం వల్ల 250 కేలరీలు తగ్గుతాయి.

# ఫుడ్ కలర్స్‌తో డేంజర్




నేటి ఆకర్షణీయమైన రంగుల స్వీట్లు, షర్బత్‌లు, ఐస్ క్రీమ్‌లలో ఉపయోగించే కృత్రిమ రంగులు ఆరోగ్యానికి హానికరం. ఐచీA నష్టం, అలెర్జీలు, ఉబ్బసం, థైరాయిడ్ సమస్యలు వంటి తీవ్రమైన సమస్యలకు కారణమవుతాయి. అమెరికాలో ఎనిమిది కృత్రిమ రంగులను నిషేధించారు. ఈ రంగులను నివారించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. నేటి వేగవంతమైన జీవనశైలిలో, ప్రకాశవంతమైన రంగుల స్వీట్లు, షర్బత్‌లు, ఐస్ క్రీమ్‌లు మనల్ని ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. అయితే.. ఇవి చూసేందుకు బాగున్నా, తినేందుకు రుచికరంగా ఉన్నా.. మన ఆరోగ్యానికి మాత్రం చేయాల్సినంత చేటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఫుడ్ కలర్ వల్ల మనకు ఎలాంటి నష్టం కలుగుతుందో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. జిలేబీలు, క్యాండీలు, షర్బెట్‌లు, ఫ్లేవర్డ్ ఐస్ క్రీంలను తయారు చేయడానికి ఉపయోగించే అనేక సింథటిక్ ఫుడ్ కలర్స్ చాలా ప్రమాదకరమైనవని ఇటీవలి పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ కృత్రిమ రంగులు కంటికి ఇంపుగా, రుచిగా ఉన్నప్పటికీ, ఐచీA నష్టంతో సహా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉన్నాయి. ఈ సింథటిక్ ఫుడ్ కలర్స్ కలిపి ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఐచీA నష్టం, చర్మ అలెర్జీలు, ఉబ్బసం, థైరాయిడ్ అసమతుల్యత, జీర్ణశయాంతర రుగ్మతలు, బలహీనమైన జ్ఞాపకశక్తి, పిల్లలలో హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు కలుగుతాయి. ఈ రసాయనాలు శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మానసిక శ్రేయస్సును కూడా ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా పెరుగుతున్న పిల్లలలో ఈ ప్రమాదాలను గుర్తించిన యునైటెడ్ స్టేట్స్, మానవ ఆరోగ్యంపై విషపూరిత ప్రభావాన్ని చూపుతున్నందున ఎనిమిది సింథటిక్ ఫుడ్ కలర్స్‌ను నిషేధించింది. నిషేధిత రంగుల జాబితా ఇదే.. ఎల్లో 5, ఎల్లో 6, రెడ్ 40, రెడ్ 3, రెడ్ 10, బ్లూ 1, బ్లూ 2, గ్రీన్ 3 వంటి కలర్స్ ఉన్నాయి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# యుద్ధాల చీకటిలో మానవత






'ఇక యుద్ధం వద్దు, ఇంకెప్పుడూ యుద్ధం వద్దు' అని 1965లోనే పోప్ ఆరవ పాల్ ఘోషించారు. శాంతిని కోరుకునేవారు ఆయనను అభిమానించకుండా ఎలా ఉంటారు? యుద్ధాలు ఏ సమస్యనూ పరిష్కరించవు. శత్రుత్వాన్ని, విద్వేషాన్ని మాత్రమే పెంపొందిస్తాయి. 1945లో 51 దేశాలు సమున్నత ఆశయాలతో ఐక్యరాజ్యసమితిని సృష్టించాయి. అన్ని దేశాలూ శాంతి సామరస్యాలతో శాంతియుత సహజీవనం చేస్తూ సంపద్వంతం చేస్తూ తమ ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తాయని ఆశించాయి. చరిత్ర చెప్పిందేమిటి? ఐక్యరాజ్యసమితి విఫలమయిందనే కాదూ? ఆ ప్రపంచ సంస్థ చూస్తుండగానే గత ఎనిమిది దశాబ్దాలలో అనేక యుద్ధాలు జరిగాయి. ప్రస్తుతం రెండు యుద్ధాలు ప్రపంచాన్ని కుదిపివేస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం ఫిబ్రవరి 24, 2022న ఆరంభమయింది. ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడంతో ప్రజ్వరిల్లిన ఈ యుద్ధాగ్నులు ఇప్పటికీ ఆరలేదు. ఎప్పటికి ఆరిపోతాయో తెలియదు. సోవియట్ యూనియన్ ఆఫ్ సోషలిస్ట్ రిపబ్లిక్స్ ఉనికిలో ఉన్నప్పుడు ఉక్రెయిన్ అందులో భాగంగా ఉండేది. చాలా మంది రష్యన్లు, రష్యన్ భాష మాట్లాడేవారు ఉక్రెయిన్‌గా పిలవబడే ప్రాంతంలో నివశిస్తుండేవారు. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పుడు ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక గణతంత్ర రాజ్యంగా ప్రభవించింది. 2014%%22 సంవత్సరాల మధ్య ఉక్రెయిన్ ప్రాంతాలు అయిన క్రిమియా, డొనెట్స్క్, లుహన్స్కిలను రష్యా ఆక్రమించుకుని బలవంతంగా తనలో కలిపివేసుకున్నది. తనను వ్యతిరేకించే సైనిక కూటమి 'నాటో' సభ్యత్వానికై ఉక్రెయిన్ దరఖాస్తు చేసుకుందని, ఉక్రెయిన్‌ను ఉపయోగించుకుని నాటో దేశాలు తనను చుట్టుముట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని, తత్కారణంగా తన జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడినందునే ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవడం అనివార్యమయిందని రష్యా సమర్థించుకున్నది. ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక దేశం. ఆ దేశం నాటోలో చేరినా, చేరకపోయినా స్వతంత్ర దేశంగా మనుగడ సాగించేందుకు ఆ దేశానికి సంపూర్ణ హక్కు ఉన్నది. ప్రపంచ దేశాలు ఆ హక్కును గౌరవించాలి. ఉక్రెయిన్ స్వతంత్ర రాజ్యంగా సంపూర్ణ రక్షణతో మనగలిగేందుకు ప్రపంచం హామీ పడాలి. మూడేళ్ల క్రితం ప్రారంభమైన యుద్ధం ఉక్రెయిన్ మనుగడకు తీవ్ర హానికరంగా పరిణమించింది. సెప్టెంబర్ 10, 2025 నాటికి రష్యా దాడుల్లో ఉక్రెయిన్‌లో 14,116 మంది పౌరులు మరణించారని, 36,481 మంది క్షతగాత్రులు అయ్యారని ఆ దేశంలో ఉన్న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం ప్రతినిధులు సమగ్ర సాక్ష్యాధారాలతో నమోదు చేశారు. 56 లక్షల మంది ఉక్రెయిన్ పౌరులు ఇతర దేశాలకు పరారవ్వగా మరో 37 లక్షల మంది పౌరులు దేశంలోనే నిరాశ్రయులు అయ్యారు. ఈ యుద్ధంలో ఉభయ పక్షాలలోను (రష్యా తరపున పోరాడుతున్న కొరియా సైనికులతో సహా) మొత్తం పది లక్షల మందికి పైగా సైనికులు మరణించారు. ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాలు వందల కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, సైనిక సామగ్రిని సరఫరా చేస్తున్నాయి (ఈ యుద్ధంలో నేరుగా పాల్గొనేందుకు అవి వెనుకాడుతున్నాయి). అయినప్పటికీ ఉక్రెయిన్ యుద్ధంలో ఓడిపోతోంది. అన్ని విధాల భారీనష్టాలు చవిచూస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి చేసి ఈ యుద్ధాన్ని నిలిపివేయగల దక్షత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఉన్నది. అయితే ట్రంప్ అందుకు సుముఖంగా లేడు. ఆత్మరక్షణకై ఉక్రెయిన్ యుద్ధం చేస్తోంది. నైతికత, న్యాయబద్ధత ఉక్రెయిన్ పక్షానే ఉన్నాయి. అయినా నిస్సహాయంగా నలిగిపోతోంది. అమెరికా ఊగిసలాట ధోరణి, ఐక్యరాజ్యసమితి అసమర్థతకు ఉక్రెయిన్ బలవుతోంది. ఉక్రెయిన్ యుద్ధం పనికిమాలిన, అనైతిక యుద్ధమని ఒక బలమైన దేశం, పొరుగున ఉన్న ఒక బలహీన రాజ్యంపై చేస్తున్న దురాగతం మినహా మరేమీ కాదని చరిత్ర తప్పక నమోదు చేస్తుంది. ప్రపంచాన్ని అమితంగా కలవరపరుస్తోన్న మరో యుద్ధాన్ని హమాస్ ప్రారంభించింది. పాలస్తీనాలో భాగమైన గాజా ప్రాంతాన్ని పరిపాలిస్తున్న మిలిటెంట్ గ్రూపే హమాస్. ఈ పశ్చిమాసియా ప్రాంతం ఇప్పటికే అనేక యుద్ధాలతో అతలాకుతలమైపోయింది. అక్టోబర్ 7, 2023న హమాస్ ఎలాంటి కవ్వింపు లేకుండా ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ఇది సమర్థించరాని చర్య. హమాస్ దాడిలో 1200 మంది ఇజ్రాయెలీ పౌరులు మరణించారు. మరో 251 మంది ఇప్పటికీ హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు. హమాస్ దాడిపై ఇజ్రాయెల్ భీకరంగా ప్రతిస్పందించింది. ఎడతెగని, బహుముఖీనమైన దాడులు ప్రారంభించింది. గాజా నుంచి పాలస్తీనియన్లు అందరినీ గెంటివేయడమే ఇజ్రాయెల్ లక్ష్యంగా ఉన్నది. పాలస్తీనియన్లు లేని గాజాను పూర్తిగా ఇజ్రాయెల్‌లో కలుపుకోవడమే లక్ష్యంగా ఉన్నది. ఇజ్రాయెల్ ఇప్పటికే మరో పాలస్తీనియన్ ప్రాంతమైన వెస్ట్ బ్యాంక్‌ను చాలావరకు ఆక్రమించుకుని అక్కడి జనజీవనాన్ని నియంత్రిస్తోంది. పశ్చిమాసియాలో సుస్థిర శాంతికి ఒక పరిష్కారంగా ఉన్న రెండు దేశాల సిద్ధాంతాన్ని ఇజ్రాయెల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో 67,000 మంది మరణించారు. వారిలో అత్యధికులు మహిళలు, బాలలే. పాఠశాలలు, ఆసుపత్రులు మొదలైన మౌలిక సదుపాయాలు అన్నీ ధ్వంసమైపోయాయి. ఆహారం, మంచినీరు, ఔషధాలు అందుబాటులో లేక పాలస్తీనియన్లు చనిపోతున్నారు. హమాస్ దాడికి ప్రతీకారంగానే తాము దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ సమర్థించుకొంటోంది. అయితే ఇది సమర్థించలేని విషయం. ఇజ్రాయెల్ దాడులు మహాభీకరంగా ఉన్నాయి. ఎడతెగకుండా సాగుతున్నాయి. పైగా ఈ దాడుల లక్ష్యం న్యాయవిరుద్ధమైనది.. ఎంతమాత్రం ఆమోదయోగ్యమైనది కాదు. మాతృభూమిని కలిగి ఉండేందుకు పాలస్తీనియన్లకు హక్కు ఉన్నది. గాజాలో శాంతికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 20 అంశాల 'శాంతి ప్రణాళిక' నొకదాన్ని ప్రతిపాదించారు. ఇజ్రాయెల్ డిమాండ్లను చాలావరకు ఆమోదిస్తున్నట్టు ఈ శాంతి ప్రణాళిక కనిపిస్తున్నది. నేనీ వ్యాసం రాస్తున్న సమయానికి హమాస్ ఆ శాంతి ప్రణాళికను ఆమోదిస్తున్నదీ లేనిదీ తెలియరాలేదు. అన్నీ కోల్పోయి ఆకలి దప్పులతో అలమటిస్తున్న పాలస్తీనియన్లకు శాంతిని సమకూర్చాలంటే ట్రంప్ శాంతి ప్రణాళికను ఆమోదించడం మినహా హమాస్‌కు గత్యంతరం లేదు. అయితే ట్రంప్ శాంతి ప్రణాళికను ఆమోదించడమంటే పాలస్తీనియన్ల భవిష్యత్తును బాహ్య శక్తులకు స్వాధీనం చేయడమే అవుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

## వసతి గృహాల సమస్యలు పట్టవా?

తెలంగాణలోని సంక్షేమ వసతి గృహాల్లో 7,65,705 మంది విద్యార్థులు ఉంటున్నారు. బుర్రా వెంకటేశం ఆధ్వర్యంలోని ఉన్నతాధికారుల కమిటీ ప్రతిపాదనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం 10 నెలల క్రితం డైట్ చార్జీలను 40 శాతం పెంచింది. ద్రవ్యోల్బణంతోపాటు జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) సూచనలను పరిగణనలోకి తీసుకున్న ఈ కమిటీ కాస్మొటిక్ చార్జీలను 200 శాతం వరకు పెంచాలని కూడా ప్రతిపాదించింది. అంతేకాదు, ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వసతిగృహాలకు డైట్ బిల్లులు చెల్లించాలని కోరింది. అయితే, రాష్ట్రవ్యాప్తంగా వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఓ విద్యార్థిని మరణించడం, తల్లిదండ్రుల నుంచి తీవ్ర ఒత్తిళ్లు, తత్ఫలితంగా సర్కారుపై వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచింది. డైట్ చార్జీలు పెంచామని, ఇకపై విద్యార్థులకు ఆకలి బాధలుండవని, ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కావని మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు గప్పాలు కొట్టారు. అయినా ఇంకా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతుండటం శోచనీయం. ఉన్నతాధికారుల కమిటీ చేసిన ప్రతిపాదనల్లో డైట్ చార్జీల పెంపును మాత్రమే అమలు చేసి రాష్ట్ర సర్కారు చేతులు దులిపేసుకున్నది. గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెలా డైట్ చార్జీలను చెల్లించాలన్న ప్రతిపాదనను గాలికొదిలేసింది. 10 నెలలుగా డైట్ చార్జీలను చెల్లించకపోవడంతో వసతి గృహాధికారులు అవస్థలు పడుతున్నారు. పెంచిన డైట్ చార్జీల ప్రకారం మెనూ అందించడం వారికి తలకు మించిన భారంగా మారింది. పర్సనల్ లోన్లు తీసుకొని, ఫైనాన్షియర్ల వద్ద వడ్డీలకు నగదు తీసుకొని, పుస్తెలతాడులమ్మి, తాకట్టు పెట్టి వారు విద్యార్థుల కడుపు నింపుతున్నారు. రాష్ట్రంలో సుమారు 2,300 ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, 400కు పైగా గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. సర్కారు కిరాయిలు చెల్లించకపోవడంతో యజమానులు భవనాలకు తాళాలు వేస్తున్నారు. భవనాలను ఖాళీ చేయాలని గొడవలకు దిగుతున్న ఘటనలను రాష్ట్రవ్యాప్తంగా చూస్తున్నాం. మరోవైపు పాత భవనాలు శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతున్నాయి. వర్షాకాలంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. బిల్లులు చెల్లించకపోవడంతో వసతి గృహాలకు, గురుకులాలకు కూరగాయలు, పాలు, కోడిగుడ్లు, చికెన్, అరటిపండ్లు అందించే టెండర్‌దారులు చేతులెత్తేశారు. సంక్షేమ వసతి గృహాల అధికారులు, గురుకులాల ప్రధానోపాధ్యాయులపై టెండర్‌దారులు, భవనాల యజమానులు తీవ్ర ఒత్తిడి చేస్తుండటం గమనార్హం. కేజీబీవీల సమస్యలు వర్ణనాతీతం. ఉపాధ్యాయులు లేకపోవడం, నిధుల కొరత, మౌలిక సదుపాయాల లేమి తదితర సమస్యలు కేజీబీవీలను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఇతర సొసైటీలతో పోలిస్తే అక్కడి విద్యార్థులు పొందుతున్న సౌకర్యాలు చాలా తక్కువ. ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవిత బీమా, ఆరోగ్య బీమా వర్తింపజేయాలని అక్కడి ఉద్యోగులు ఎప్పటినుంచో మొరపెట్టుకుంటున్నారు. 20 ఏండ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్నామని సిబ్బంది వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాలు, కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. మొత్తంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమవుతున్నది. నాసిరకం భోజనం, అపరిశుభ్రమైన పరిసరాలు, వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు, అధికారుల నిర్లక్ష్యం, చాలీచాలని తిండి అందుకు ప్రధాన కారణం. వసతి గృహాలు, గురుకులాల నిర్వహణ కోసం బడ్జెట్ కేటాయింపులు సరిగ్గా లేకపోవడం మరో కారణం. ఇకనైనా ప్రభుత్వం స్పందించి విద్యావ్యవస్థపై దృష్టి సారించాలి. లేకపోతే ప్రభుత్వ విధానాల మూలంగా రానున్న రోజుల్లో వసతి గృహాలు మూతబడే ప్రమాదం ఉన్నది.

## ఒకవైపు శాంతి చర్చలు..
## మరోవైపు గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శాంతి ప్రణాళికకు హమాస్ సుముఖత
- ఒప్పందంలోని మొదటి దశ అమలుకు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్
- శాంతి చర్చల మధ్యే గాజాపై ఇజ్రాయెల్ దాడుల కొనసాగింపు
- తాజా దాడుల్లో ఆరుగురు పాలస్తీనియన్ల మృతి చెందినట్లు వెల్లడి
- గాజాపై బాంబు దాడులు ఆపాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ పిలుపు






గాజాలో శాంతిస్థాపన కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలు ఫలించే సూచనలు కనిపిస్తున్న వేళ కూడా, ఇజ్రాయెల్ తన దాడులను ఆపలేదు. శనివారం గాజాపై జరిపిన దాడుల్లో ఆరుగురు పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిణామం శాంతి ప్రక్రియపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తోంది. స్థానిక అధికారుల కథనం ప్రకారం, గాజా సిటీలోని ఒక ఇంటిపై జరిగిన దాడిలో నలుగురు, దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్‌లో జరిగిన మరో దాడిలో ఇద్దరు మరణించారు. బందీల విడుదల, యుద్ధ విరమణ లక్ష్యంగా ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ఒప్పందానికి హమాస్ సానుకూలంగా స్పందించిన కొద్ది గంటల్లోనే ఈ దాడులు జరగడం గమనార్హం. అంతకుముందు, ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికకు హమాస్ అంగీకారం తెలపడంతో, ఇజ్రాయెల్ కూడా ఒప్పందంలోని మొదటి దశను తక్షణమే అమలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ప్రకటించింది. బందీల విడుదలను ఈ దశలో చేపట్టనున్నారు. ఈ పరిణామాలపై డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, "హమాస్ శాశ్వత శాంతికి సిద్ధంగా ఉందని నేను నమ్ముతున్నాను. బందీలను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి ఇజ్రాయెల్ తక్షణమే గాజాపై బాంబు దాడులను ఆపాలి" అని తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో పిలుపునిచ్చారు. ఇది కేవలం గాజాకు సంబంధించింది మాత్రమే కాదని, మధ్యప్రాచ్యంలో దీర్ఘకాల శాంతికి సంబంధించిన విషయమని ఆయన వివరించారు. ట్రంప్ విజన్‌కు అనుగుణంగానే యుద్ధాన్ని ముగించడానికి తాము సహకరిస్తామని నెతన్యాహు కార్యాలయం తెలిపింది. అయితే, ఒకవైపు బందీల కుటుంబాలు యుద్ధాన్ని ఆపాలని ఒత్తిడి చేస్తుండగా, మరోవైపు సంకీర్ణ ప్రభుత్వంలోని తీవ్రవాద వర్గాలు దాడులను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాయి. దీంతో నెతన్యాహు తీవ్రమైన రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. 2023 అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడితో ఈ యుద్ధం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఆ దాడిలో 1,200 మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించగా, 251 మందిని బందీలుగా తీసుకెళ్లారు. అప్పటి నుంచి ఇజ్రాయెల్ జరుపుతున్న సైనిక చర్యల్లో గాజాలో 66,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు అక్కడి ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు.

## భారత్‌కు నీరవ్ మోదీ.. అప్పగింతకు డేట్ ఫిక్స్?

- పీఎన్‌బీ స్కామ్ నిందితుడు నీరవ్ మోదీ అప్పగింతలో కీలక పరిణామం
- నవంబర్ 23న భారత్‌కు తీసుకొచ్చే అవకాశం
- బ్రిటన్ ప్రభుత్వానికి భారత్ అధికారిక హామీ
- ఆర్థిక మోసం, మనీ లాండరింగ్‌పైనే విచారణ అని స్పష్టీకరణ
- ముంబైలోని ఆర్థర్ రోడ్ జైలుకు తరలింపునకు ఏర్పాట్లు



పంజాబ్ నేషనల్ బ్యాంకును వేల కోట్ల రూపాయల మేర మోసగించి, దేశం విడిచి పారిపోయిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ అప్పగింత విషయంలో కీలక ముందడుగు పడిరది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, నవంబర్ 23న నీరవ్ మోదీని బ్రిటన్ నుంచి భారత్‌కు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇది నిజమైతే, పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిని స్వదేశానికి రప్పించేందుకు భారత దర్యాప్తు సంస్థలు చాలాకాలంగా బ్రిటన్‌లో చేస్తున్న న్యాయపోరాటం ఫలించినట్లే అవుతుంది. ఈ అప్పగింత ప్రక్రియ వేగవంతం కావడానికి భారత ప్రభుత్వం ఇటీవలే బ్రిటన్‌కు ఇచ్చిన ఓ కీలక హామీయే ప్రధాన కారణమని తెలుస్తోంది. నీరవ్ మోదీని భారత్‌కు అప్పగించిన తర్వాత కేవలం ఆర్థిక మోసం, మనీ లాండరింగ్ అభియోగాలపై మాత్రమే విచారణ జరుపుతామని, ఇతర కేసులేవీ నమోదు చేయబోమని కేంద్రం స్పష్టమైన పూచీకత్తు ఇచ్చింది. సీబీఐ, ఈడీ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఓ), కస్టమ్స్, ఆదాయపు పన్ను శాఖ అధికారులు సంయుక్తంగా ఈ హామీపత్రాన్ని బ్రిటన్ ఉన్నతాధికారులకు అందజేశారు. నీరవ్ మోదీని భారత్‌కు తీసుకువచ్చిన వెంటనే ముంబైలోని ఆర్థర్ రోడ్ జైలుకు తరలించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం. అక్కడ ఇప్పటికే అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఖైదీల కోసం నిర్మించిన ప్రత్యేక సెల్‌లో ఆయనను ఉంచనున్నారు. ఈ పరిణామంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పీఎన్‌బీ కుంభకోణం కేసు విచారణలో కీలక పురోగతి లభించనుంది.

Printed Published and Owned by RAJESH BOLLEPAKA Printed at Amulya Publications and Printers Graphics.H.No:2-19/1 Thatikayala Dharmasagar, Hanmakonda.506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda 506151 Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710. Contact:9493669669 Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in